ఈనాటి
PRGI-NO-APTEL/25/A2739
# తెలుగోడు
EENAATI TELUGODU... Telugu Daily
https://www.eenaatitelugodu.com
సంపుటి-1 | సంచిక - 58 | గురువారం 27 నవంబర్ 2025 | పేజీలు - 10 | వెల - రూ.. 5
Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati

సంజన లైఫ్‌కేర్ ఫార్మసీ +


మా వద్ద అన్ని రకాల ప్రముఖ కంపెనీల మందులు లభించును..
ఎమ్మార్పీ ధరలకంటే ప్రతి మెడిసిన్‌పై 10శాతం నుండి 30శాతం వరకు ధర తగ్గించి అమ్మబడును..
అత్యవసర పరిస్థితిలో డోర్ డెలివరీ కూడా ఇవ్వబడును...
బస్టాండ్ సర్కిల్, మెయిన్‌రోడ్, నల్లమాడ.. శ్రీ సత్యసాయి జిల్లా..
సెల్ - 8886920715




## మాక్ అసెంబ్లీని
# అదరగొట్టారు

- మాక్ అసెంబ్లీలో విద్యార్థులు బాగా రాణించారు..
- అసెంబ్లీ ఆదర్శంగా వుండాలని కోరుకుంటాను..
- 28ఏళ్లకే ఎమ్మెల్యే అయ్యాను
- లక్ష్య సాధన కోసం నిరంతరం శ్రమించాలి
- అంబేద్కర్ ఎల్లప్పుడూ దేశ ప్రజల గుండెల్లో వున్నారు..
- సంవిధాన్ దివస్ లో సిఎం

**అమరావతి, నవంబర్ 26 :**

సంవిధాన్ దివస్...రాజ్యాంగ దినోత్సవంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, స్పీకర్, మంత్రులు, అధికారులు అసెంబ్లీ ప్రాంగణంలో విద్యార్థులతో నిర్వహించిన మాక్ అసెంబ్లీని తిలకించారు. అనంతరం రాజ్యాంగ దినోత్సవాన్ని ఉద్దేశించి ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ....విద్యార్థులు మాక్ అసెంబ్లీ నిర్వహించిన తీరు చాలా అభినందనీయమన్నారు. 175 నియోజవకర్గాల నుంచి ఎంపికై మాక్ అసెంబ్లీకి వచ్చి నియోజకవర్గం తరపున ప్రాతినిధ్యం వహించినందుకు సంతోషంగా ఉందన్నారు. స్టూడెంట్స్ మాక్ అసెంబ్లీని అదరగొట్టారు...చాలా బాగా రాణించారన్నారు. అసెంబ్లీ ఆదర్శంగా ఉండాలని నేను ఎప్పుడూ కోరుకుంటాను. విద్యార్థులు తక్కువ సమయంలోనే ఏ విధంగా ప్రవర్తించాలో అనుసరించి వండర్ ఫుల్ గా వ్యవహరించారన్నారు. ప్రతి ఒక్కరిలో బాధ్యత, చైతన్యం రావడానికి సంవిధాన్ దివస్ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఐఏఎస్ అవ్వాలంటే ఎంతో ప్రిపేర్

మిగతా 2 లో

## చంద్రబాబు ముఖ్యమంత్రిగా వుంటే రైతన్నలకు
# కష్టాలు..నష్టాలు

- రైతుల పరిస్థితి దారుణం
- మా హయాంలో అరటి టన్ను రూ 30వేలు..
- ఇప్పుడు కనీసం రూ 3వేలు కూడా లేదు..
- అరటి ఎక్స్‌పోర్ట్‌కోసం రైళ్లు నడిపాం..
- మాటలతో రైతన్నలను మభ్యపెడుతున్న ప్రభుత్వం.
- అరటి పంటల పరిశీలనలో వైయస్. జగన్..



**పులివెందుల, నవంబర్ 26 :**

నారా చంద్రబాబు నాయుడు ముఖ్యంమంత్రిగా వున్నప్పుడల్లా రైతన్నలకు నష్టాలు, కష్టాలు తప్పడం లేదని మాజీ సిఎం వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. ఆయన హయాంలో ఎన్నడూ రైతులు బాగు పడిన దాఖలాలు లేవన్నారు. బుధవారం పులివెందుల బ్రాహ్మణపల్లిలో జగన్ అరటి తోటలను పరిశీలించారు. అరటికి ధరలు లేక పంటను తోటల్లోనే వదిలేయడంతో మగ్గిపోయిన అరటి పంటను చూసి ఆవేదన వ్యక్తం చేశారు. లక్షలు వెచ్చించి అరటిని సాగుచేసిన రైతన్నలకు తీవ్ర నష్టం వాటిల్లడం బాధాకరమన్నారు. అరటిని సాగు చేసిన రైతన్నలతో మాట్లాడి వారి వివరాలు సేకరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఏపీలో రైతుల పరిస్థితి దారుణంగా ఉందని.. కూటమి పాలనలో ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదని.. అరటి పంట రైతుల పరిస్థితి మరీ అధ్వాన్నంగా తయారైందని వైఎస్సార్సీపీ ఆవేదన వ్యక్తం చేశారు. (మిగతా 2లో)

# లోకేష్ ఆగ్రహం

- గ్రీవెన్స్ పై ఎమ్మెల్యేలు అలసత్వం..
- 23 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు మంత్రులకు నోటీసులు
- నారా లోకేష్ సంచలన నిర్ణయం...



**అమరావతి, నవంబర్ 26 :**

తెలుగుదేశం పార్టీ జనరల్ సెక్రటరీ, మంత్రి నారా లోకేశ్ జోనల్ కో-ఆర్డినేటర్లతో మంగళవారం మంగళగిరిలోని పార్టీ హెడ్‌క్వార్టర్స్‌లో సమావేశం నిర్వహించారు. పార్టీపై నిర్లక్ష్యం, కార్యకర్తలను పట్టించుకోని నేతలపై ఆగ్రహం వ్యక్తం చేసిన లోకేశ్, గ్రీవెన్స్ మీటింగులు నిర్వహించని 23 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు మంత్రులకు ఫార్మల్ నోటీసులు జారీ చేయాలని జోనల్ ఇన్‌చార్జ్‌లకు ఆదేశించారు. మంత్రులు, ఎమ్మెల్యేల్లో నిర్లక్ష్యం వద్దని నారా లోకేష్ స్పష్టం చేశారు. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలందరికీ న్యాయం చేయడం తన బాధ్యత అని స్పష్టం చేశారు. డిసెంబర్ 1 నుంచి పార్టీ శ్రేణులకు శిక్షణ తరగతులు ప్రారంభించనున్నట్టు ప్రకటించారు. అదే సమయంలో, 10 రోజుల్లో పార్టీ కమిటీల నియామకాలు పూర్తి చేయాలని, అంతకు ముందు అన్ని పెండింగ్ పోస్టులు భర్తీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కొందరు నాయకులు కార్యకర్తలను, ప్రజలను విస్మరిస్తున్నారని లోకేష్ అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రీవెన్స్ డేస్ నిర్వహించకపోవడం, ప్రజా దర్బార్‌లు ఏర్పాటు చేయకపోవడం తీవ్రమైన నిర్లక్ష్యంమన్నారు. ఇలాంటి 23 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు మంత్రులు గుర్తించామని.. వారికి జోనల్ కో-ఆర్డినేటర్లు వెంటనే నోటీసులు జారీ చేయాలన్నారు. క్రమశిక్షణా చర్యలు తీసుకునే ముందు ఇది ముందస్తు హెచ్చరిక అని స్పష్టం చేశారు. పార్టీ కార్యకర్తలు ఎక్కువ (మిగతా 2లో)

## దూసుకొస్తున్న
# సెన్యార్ తుఫాన్

- తుఫాన్‌గా బలపడిన తీవ్రవాయుగుండం. ఏపికి వర్ష సూచన..
- పలు జిల్లాలకు అలర్ట్
- మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని వార్నింగ్ ..
- తుపాను ప్రభావంతో పలు జిల్లాల్లో వర్షాలు..

**అమరావతి, నవంబర్ 26 :**

నైరుతి బంగాళాఖాతం, దక్షిణ శ్రీలంక, హిందూ మహాసముద్రం మీదుగా అల్పపీడనం కొన సాగుతుందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. ఇది రాబోయే 12 గంటల్లో ఉత్తర-వాయువ్య దిశగా కదులుతూ తీవ్రఅల్పపీడనంగా మారే అవకాశం ఉందంది. ఆ తదుపరి 24 గంటల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని వివరించింది. మలక్కా జలసంధి ప్రాంతంలో సెన్యార్ తుపాన్ గా బలపడిన తీవ్రవాయుగుండం. ఈ తుపానుకు 'సెన్యార్'గా నామకరణం చేశారు. 24 గంటల తర్వాత క్రమంగా బలహీనపడే అవకాశం ఉంది. విశాఖపట్నం, కొనసీమ, ఉత్తర తమిళనాడు ప్రాంతాల్లో 5 నుంచి 10 సెం.మీ. వర్షపాతం నమోదు కావొచ్చని వాతావరణ శాఖ అంచనా వేసింది. తమిళనాడులో పలు జిల్లాలకు అలర్ట్ ప్రకటించారు. (మిగతా 2లో)



## కీలక ప్రాజెక్టులకు
# గ్రీన్ సిగ్నల్

- కేంద్ర కేబినెట్ సంచలన నిర్ణయం
- దేశ మౌలిక సదుపాయాలే లక్ష్యం
- అరుదైన ఖనిజాల కోసం ప్రత్యేక చర్యలు
- 19,919 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ఆమోదం



**న్యూ ఢిల్లీ, నవంబర్ 26 :**

దేశ మౌలిక సదుపాయాలే లక్ష్యంగా కేంద్ర కేంద్ర మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ ఒకేసారి నాలుగు ప్రధాన నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. దేశంలో అరుదైన-భూమి అయస్కాంతాల దేశీయ ఉత్పత్తిని ప్రోత్సహించడం అత్యంత ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది మోదీ సర్కార్. అలాగే మహారాష్ట్ర-గుజరాత్ ప్రజలకు ప్రత్యేక (మిగతా 2లో)

## మారనున్న రాష్ట్రంలోని
# గ్రామాల ముఖ చిత్రం

- గ్రామాలకు పల్లెపండుగ 2.0
- రూ. 6787 కోట్లతో అభివృద్ధి ...
- ప్రారంభించిన డిప్యూటీ సీఎం పవన్ ...



**అమరావతి, నవంబర్ 26 :**

'రాష్ట్రంలోని గ్రామాల ముఖచిత్రాన్ని సంపూర్ణంగా మార్చివేసే లక్ష్యంతో 'పల్లె పండగ 2.0' కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామ'ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా 4 వేల కిలోమీటర్లు రోడ్లు నిర్మించినట్లే, పల్లె పండగ 2.0లో రెండింతల అభివృద్ధికి శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు. పల్లె పండగ 2.0 కార్యక్రమం ద్వారా 13,326 గ్రామ పంచాయతీల పరిధిలో రూ.6,787 కోట్ల వ్యయంతో 53,382 అభివృద్ధి పనులు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గం శివకోడులో పల్లె పండగ 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించారు. బహిరంగసభలో మాట్లాడారు. పల్లె పండగ విజయం ఇచ్చిన స్ఫూర్తిని కొనసాగిస్తూ పల్లె పండగ 2.0 కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని పవన్ తెలిపారు. పల్లె పండగ 1.0 కార్యక్రమం ద్వారా రూ. 2,525 కోట్ల విలువైన పనులు టైం బౌండ్ విధానంలో పూర్తి చేశాం. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 4 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు నిర్మించాం. పాడి రైతుల కోసం 22,500 మినీ గోకులాలు ఏర్పాటు చేశాం. మూగజీవాల దప్పిక తీర్చడానికి 15 వేల నీటి తొట్టెలు నిర్మించాం. లక్షకు పైగా నీటి కుంటలు ఏర్పాటు (మిగతా 2లో)

## రూ..లక్ష కోట్లతో
# మరో డేటా సెంటర్

- 1 గిగావాట్ హైపర్‌స్కేల్ డేటా సెంటర్‌కు రిలయన్స్ జెవి డిజిటల్ కనెక్షన్
- పెట్టుబడులు పెట్టేందుకు సుముఖత... మంత్రి నారాలోకేష్



**అమరావతి, నవంబర్ 26 :**

ఏపీలో విశాఖ కేంద్రంగా 15 బిలియన్ డాలర్ల వ్యయంతో ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే గూగుల్ ముందుకొచ్చింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కూడా చేసుకుంది. అదానీ గ్రూప్ తో కలిసి గూగుల్ ఈ డేటా సెంటర్ ఏర్పాటు చేయనుండటంతో నగరంలో ఇలాంటి డేటా సెంటర్ల ఏర్పాటుకు మరిన్ని సంస్థలు ముందుకొస్తున్నాయి. ఇదే క్రమంలో తాజాగా మరో సంస్థ ఇలాంటి డేటా సెంటర్ ఏర్పాటు చేయబోతున్నట్లు ఐటీ మంత్రి నారా లోకేష్ ప్రకటించారు. వైజాగ్‌లో 1 గిగావాట్ హైపర్‌స్కేల్ డేటా సెంటర్‌ను నిర్మించడానికి రిలయన్స్-జెవి డిజిటల్ కనెక్షన్ రూ.98,000 కోట్లు పెట్టుబడి పెడుతుందని పంచుకోవడానికి సంతోషంగా ఉందని ఐటీ మంత్రి నారా లోకేష్ ఇవాళ ట్వీట్ చేశారు. వైజాగ్ భారతదేశ డేటా రాజధానిగా అవతరించిందని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు ఎకనామిక్ టైమ్స్ పత్రికలో వచ్చిన వార్తను ఆయన తన ట్వీట్ కు ట్యాగ్ చేశారు. (మిగతా 2లో)

## 15 ఏండ్లు రాష్ట్రంలో
# కూటమి పాలనే

- వైసీపీ నేతలు రాసిపెట్టుకోవాలని
- రాజోలు గడ్డపై పవన్ సవాల్



**అమరావతి, నవంబర్ 26 :**

ప్రజా క్షేత్రంలో ఓటు అనే ఆయుధంతో ప్రజలు బుద్ధి చెప్పినా వైసీపీ నాయకుల్లో మార్పు రావడం లేదని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వైసీపీ నేతలపై మండిపడ్డారు. రాజోలులో పల్లె పండుగ 2.0 పనుల ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడారు. వైసీపీ వాళ్ల బూతులు మారడం లేదు. వాళ్ల బుద్ధి మారడం లేదు. 2029లో మళ్లీ మేమే వస్తాం. అంతు తేలుస్తాం. అని సామాజిక మాధ్యమాల్లో ఇష్టానుసారం రెచ్చిపోతున్నారని మండిపడ్డారు. వైసీపీ నాయకుల తీరుపై పిఠాపురంలో (మిగతా 2లో)

# కష్టాలు... నష్టాలు



(మొదటి పేజి (తరువాయి)

"మా హయాంలో అరటి పంట టన్ను రూ.30 వేలకు పలికింది. 3 లక్షల టన్నుల పంటను ఎక్స్ పోర్ట్ చేశాం (కరోనా టైంలోనూ పంట ఉత్పత్తితో లాభాలతో మీసం మెలేశామని కొందరు రైతులు చెప్పడం గమనార్హం). అరటి ఎక్స్ పోర్ట్ కోసం అనంతపురం-ఢిల్లీ, తాడిపత్రి-ముంబైకి రైళ్లు నడిపాం. కేంద్రం నుంచి అవార్డులు తీసుకున్నాం. కానీ, ఇప్పుడు ఆ ఊసే లేదు. టన్ను రూ.2 వేలకు కూడా కొనేవాడు లేదు. పంట చెట్టు మీదే మాగిపోతోంది. నెంబర్ వన్లో ఉన్న రాష్ట్రం ఈ పరిస్థితికి ఎందుకు దిగజారింది?..కూటమి ప్రభుత్వానికి రైతులపై ప్రేమ లేదు. ఈ 17 నెలల కాలంలో 16 విపత్తులొచ్చాయి. కానీ, రైతులకు కనీస సాయం కూడా అందలేదు. గతంలో మా హయాంలో సీజన్ ముగిసేలోపు ఇన్పుట్ సబ్సిడీ ఇచ్చేవాళ్లం. చంద్రబాబు ప్రభుత్వం ఇప్పటిదాకా ఇన్పుట్ సబ్సిడీ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఏపీలో రైతుల పరిస్థితి దారుణంగా తయారైంది అని ఆవేదన వ్యక్తం చేశారాయన. "వ్యవసాయమే దండగ అని చంద్రబాబు నమ్ముతున్నారు. అన్నదాత సుఖీభవ కింద రూ.40 వేలు ఇస్తామని.. రూ.10 వేలు కూడా ఇవ్వడం లేదు. ఆఖరికి ఎరువులు సైతం బ్లాక్ కొనాల్సిన పరిస్థితి నెలకొంది. ఇందుకుగానూ ఆయనకు తప్పకుండా రైతుల ఉసురు తలుగుతుందన్నారు. కూటమి సర్కార్ బంగాళాఖాతంలో కలిసే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి" అని జగన్ ధ్వజమెత్తారు. ఇంటిగ్రేటెడ్ కోల్డ్ స్టోరేజ్ను విద్యుత్ ఆదా పేరిట మూసివేయడంపై వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్న కోల్డ్ స్టోరేజ్లు కూడా వాడుకోవడం లేదని అన్నారు. వైస్సార్సీపీ హయాంలో వ్యవసాయం అనేది ఒక పండుగలా జరిగిందని.. చంద్రబాబు సీఎం అయ్యాక ఈ రంగం తిరోగమనంలో పయనిస్తోందని అన్నారు.

నోరు తెరిస్తే వ్యవసాయం దండుగ అంటున్న సీఎం చంద్రబాబు నాయుడికి ఓ రైతు సూటి ప్రశ్నలతో చురకలు అంటించారు. వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్రెడ్డి బ్రహ్మణపల్లి పర్యటనలో బుధవారం ఈ ఘటన చోటు చేసుకుంది. రైతు ఉత్సాహం గమనించిన వైఎస్ జగన్ మీడియా ముందు మాట్లాడాలని కోరారు. "అయ్యా చంద్రబాబూ.. మాట్లాడితే వ్యవసాయం దండగ, వ్యవసాయం దండగ అంటున్నావ్ కదా. నువ్వేమైనా ఇనుప ముక్కలు తిని బతుకుతున్నావా?. రైతులంతా కన్నెర్ర చేస్తే ఏం తిని బతుకుతావ్?. దేశానికి రక్షణ ఎంత అవసరమో.. రైతు కూడా అంతే ముఖ్యం. పసిపిల్ల పాల దగ్గరి నుంచి ప్రతీది రైతు మీద ఆధారపడి బతకాల్సిందే. అలాంటిది.. రైతును ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నావ్?" అంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

# గ్రామాల ముఖచిత్రం



(మొదటి పేజి (తరువాయి)

చేశాం. ఇప్పుడు పల్లె పండగ 2.0 కార్యక్రమం ద్వారా రూ. 5,838 కోట్ల అంచనా వ్యయంతో 8,571 కిలోమీటర్ల కొత్త రహదారులు నిర్మిస్తున్నామని తెలిపారు. పాత రహదారులకు పునర్నిర్మాణం చేయబోతున్నాం. రూ. 375 కోట్ల వ్యయంతో 25 వేల మినీ గోకులాలు, రూ. 16 కోట్ల అంచనాతో 157 కమ్యూనిటీ గోకులాలు ఏర్పాటు చేస్తాం. రూ. 4 కోట్ల వ్యయంతో 58 కిలోమీటర్ల మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేశాం. పంచాయతీల పరిధిలో రూ. 406 కోట్లతో 15 వేల కొత్త అభివృద్ధి పనులు ప్రారంభిస్తాం. రూ.148 కోట్లతో డీపీఆర్సీ, గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం చేయనున్నాం. వీటితోపాటు కోనసీమకు అదనంగా మరో రూ.100 కోట్లు నిధులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనను ఒకసారి గుర్తు చేసుకుంటే గుంతలుపడ్డ రోడ్లు, మరమ్మతులు నోచుకోని కాలువలు, పాలనపై ప్రశ్నిస్తే పెట్టిన అక్రమ కేసులు గుర్తుకొస్తాయి. గత ప్రభుత్వం నుంచి మన ప్రభుత్వానికి వారసత్వంగా ఏదైనా వచ్చింది అంటే అవి అప్పులు, సమస్యలు మాత్రమే. గత ప్రభుత్వ హయాంలో నాయకుల దగ్గరకు వెళ్లి ఇది చేయండి అని అడిగే పరిస్థితి ఉండేది కాదు. మార్పు కావాలని యువత బలంగా తీసుకున్న నిర్ణయంతో ఈ రోజు ప్రభుత్వం మారిపోయింది. అభివృద్ధి పనులకు వేల కోట్లు ఖర్చు చేయగలుగుతున్నామన "గుర్తుచేశారు. గత ప్రభుత్వంలా మేము దోచుకోవడం లేదు. ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టడం లేదు. సంక్షేమం పేరుతో అభివృద్ధిని నిర్లక్ష్యం చేయడం లేదు. ఉద్యోగులకు సకాలంలో జీతాలు ఇస్తున్నాం. అభివృద్ధికి వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. పెన్షన్లు మీకంటే బలంగా ఇస్తున్నాం. నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంక తరహాలో ఇక్కడ విప్లవాలు వస్తాయని కొంతమంది నాయకులు కలలు కంటున్నారు. గత ప్రభుత్వం ఇంకో ఏడాది అధికారంలో ఉంటే అలాగే జరిగేది. కానీ అదృష్టవశాత్తు ఎలాంటి గొడవలు లేకుండానే ఓటు అనే ఆయుధంతో యువత ప్రభుత్వాన్నే మార్చేశారని అన్నారు.

# రాష్ట్రంలో కూటమి పాలనే

(మొదటి పేజి (తరువాయి)

ఒకసారి మాట్లాడాను. మరోసారి చెబుతున్నాను.. నోరుంది కదా అని ఇష్టానుసారం పిచ్చి పిచ్చి ప్రేలాపనలు పేలితే పర్యవసానాలు చాలా తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. 2029లో మళ్లీ మేము వస్తామని కలలుకంటున్న వైసీపీ బ్యాచ్ కు రాజోలు గడ్డ నుంచి ఒకటే చెబుతున్నాం... మీరు రారు. అలాంటి ఆశలు పెట్టుకోకండి. అవి జరగవు. రాష్ట్రంలో మరో 15 ఏళ్లు కూటమి ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని అన్నారు. "జెన్ జి" యువత ఆలోచనల్లో చాలా మార్పు వచ్చింది. అబద్ధపు హామీలుతో వారిని మోసం చేయలేము. బీహార్ ఎన్నికల్లో లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఆశ చూపినా ఆర్జేడిని ఓడించారు. మునుపటి తరంతో పోల్చుకుంటే జెన్ జి యువత చాలా భిన్నం. సంక్షేమ పథకాలతో ప్రభుత్వాన్ని నడిపిస్తామంటే కుదరదు. సంక్షేమంతో పాటు అభివృద్ధిని చేసి చూపించాలి. ఉపాధి కల్పించాలి. సంక్షేమ పథకాలు తగ్గి ఉపాధి అవకాశాలు మెరుగైతేనే నిజమైన అభివృద్ధి. ఎక్కువ శాతం ప్రజలు సంక్షేమం అవసరం లేని పరిస్థితిలో ఉండాలన్నారు. స్వయం శక్తి మీద నిలబడే భారతదేశం కావాలి. ఎవరికి తలవంచని యువ భారతం కోరుకుంటున్నానన్నారు. సమాజం పట్ల... దేశం పట్ల... మన సంస్కృతి పట్ల బాధ్యతగా ఉంటేనే ఎవరికైనా ప్రశ్నించే హక్కు వస్తుంది. రాజ్యాంగ దినోత్సవం నాడు ఒకటే సందేశం ఇస్తున్నాను. యువత సమాజం పట్ల బాధ్యతగా నిలబడితేనే రాజకీయ నాయకులను నిలదీసే హక్కు ఉంటుంది. ప్రజాస్వామ్యాన్ని గౌరవించని నాయకులను ఉపేక్షించను. అది జనసేన నాయకులైనా సరే అని స్పష్టం చేశారు. నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంక తరహాలో ఇక్కడ విప్లవాలు వస్తాయని కొంతమంది



నాయకులు కలలు కంటున్నారు. గత ప్రభుత్వం ఇంకో ఏడాది అధికారంలో ఉంటే అలాగే జరిగేది. కానీ అదృష్టవశాత్తు ఎలాంటి గొడవలు లేకుండానే ఓటు అనే ఆయుధంతో యువత ప్రభుత్వాన్నే మార్చేశారుని అన్నారు.

# మాక్ అసెంబ్లీ అదరగొట్టారు

(మొదటి పేజి (తరువాయి)



అవ్వాలి. అదే నేను రాజకీయాల్లోకి వస్తే ఐఏఎస్‌లను కంట్రోల్ చేయవచ్చని ఆలోచించానని తెలిపారు. నిరంతరం శ్రమ చేయాలి. ప్రతి ఒక్కరికీ సంక్షోభాలు వస్తాయి...వాటిని ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. సరైన నిర్ణయం తీసుకుని ముందుకెళ్లాలి. అందువల్లే నేను 9 సార్లు ఎమ్మెల్యే అయ్యానన్నారు. 30 ఏళ్లకే నేను మంత్రి అయ్యాను..40 ఏళ్లకు సీఎం అయ్యానన్నారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు 7 సార్లు ఎమ్మెల్యే, ఒకసారి ఎంపీ అయ్యారన్నారు. నా కంటే చిన్న వయసులోనే మీరు మాక్ అసెంబ్లీకి వచ్చి సమర్థవంతంగా నిర్వహించడం ఆనందంగా వుందన్నారు. మా ఎమ్మెల్యేలు తడబడ్డా...మీరు మాత్రం తడబడలేదు. మీ కాన్ఫిడెన్స్‌కు అభినందనలన్నారు. అసెంబ్లీని మరిపించేలా సెటప్ వేసి మీ అందిరినీ ఎమ్మెల్యేలుగా చూస్తున్నాం. బాధ్యతను గుర్తుపెట్టుకోవడానికి ఈ మాక్ అసెంబ్లీ నిర్వహించు కున్నామన్నారు. రాజ్యాంగాన్ని అంబేద్కర్ అద్భుతంగా తీర్చిదిద్దారు. అంబేద్కర్ ఎప్పుడూ ప్రజల గుండెల్లో ఉంటారన్నారు. దేశానికి ఆత్మగా భారత రాజ్యాంగం నిలిచింది. 1949 నవంబర్ 26న ఆమోదం పొందింది. 2 ఏళ్ల 11 నెలల 18 రోజుల పాటు సుదీర్ఘంగా చర్చించి రాజ్యాంగాన్ని రూపొంచింది ఆమోదించుకున్నామన్నారు. అనేక ఒడిదుడుకులు వచ్చాయి. ఎమర్జెన్సీని కూడా ఎదుర్కొన్నాం. అయినా రాజ్యాంగం మనుగడ సాధించడం వెనక కారణం రాసిన విధానమన్నారు. రాజ్యాంగం గురించి ప్రతి ఒక్కరికీ చెప్పాల్సిన అవసరం ఉంది. రాజ్యాంగం ఎంత గొప్పదైనా దాన్ని అమలు చేసే వారు మంచి వారు కాకపోతే చెడుఫలితాలను ఇస్తుందన్నారు. రాజ్యాంగం అమలు చేసే వారు మంచి వారైతే చెడు రాజ్యాంగమైనా మంచి ఫలితాలు ఇస్తుందని అంబేద్కర్ స్పష్టంగా చెప్పారని తెలిపారు. నేను మీ అందరికీ ఆయుధాన్ని ఇస్తున్నాను...అది ఓటు అని చెప్పారు. భారతదేశంలో ప్రతి ఒక్కరికీ ఓటు అవకాశం కల్పించిన రాజ్యాంగం భారత రాజ్యాంగం అని పేర్కొన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ మన దేశంలో ఓటు హక్కు ఉంటుంది. కొన్ని దేశాల్లో బలహీన వర్గాలకు ఓటు అవకాశం లేదు...పోరాడి తెచ్చుకున్నారు. మరి కొన్ని దేశాల్లో మహిళలు ఓటుకోసం పోరాడారని అన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ పార్లమెంట్లో మొన్నే బిల్లు కూడా పాస్ అయింది. అమెరికాలో ఒక మహిళ ఆ దేశ అధ్యక్షురాలు కాలేకపోయింది...కానీ భారతదేశంలో మహిళ ప్రధాని అయ్యారన్నారు. ఓటు హక్కు మనకు వజ్రాయుధం. మన భవిష్యత్ కు మనం రూపకల్పన చేసుకోవచ్చని వివరించారు.

# కీలక ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్


(మొదటి పేజి (తరువాయి)

బహుమతులు సహా మొత్తం రూ. 19,919 కోట్ల విలువైన ప్రాజెక్టులను మోదీ ప్రభుత్వం ఆమోదించింది. ఈ మేరకు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ నిర్ణయాలను ప్రకటించారు. అరుదైన భూమి అయస్కాంతాలతో పాటు, ప్రభుత్వం రెండు కీలక రైల్వే ప్రాజెక్టులను కూడా ఆమోదించింది. ముంబై సమీపంలోని బద్లాపూర్-కర్జాత్ లైన్, గుజరాత్‌లోని ద్వారకా లైన్ లకు ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయాలు దేశవ్యాప్తంగా కనెక్టివిటీ గురించి కేంద్ర ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను తెలియజేస్తుంది. ఈ ప్రాజెక్టులు లక్షలాది మంది ప్రయాణికులకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరుస్తాయి. ప్రయాణ సమయాన్ని గణనీయంగా తగ్గిస్తాయి. అత్యధిక బడ్జెట్ కలిగిన పూణే మెట్రోకు కేంద్రం రూ. 9,858 కోట్లు గ్రాంట్‌ను అందించనున్నారు. 32 కిలోమీటర్ల కొత్త లైన్ వేయడానికి వీలు కల్పించింది కేంద్రం. ఈ మార్గం ఖరడి నుండి ఖడక్వాస్లా వరకు, నల్ స్టాప్ నుండి మాణిక్ బాగ్ వరకు నడుస్తుంది. ఇది పూణే మెట్రో నెట్‌వర్క్‌ను 100 కిలోమీటర్లకు పైగా విస్తరిస్తుంది. ట్రాఫిక్ జామ్‌లతో ఇబ్బంది పడుతున్న పూణే నివాసితులకు ఇది ఒక పెద్ద ఉపశమనం. భవిష్యత్ సాంకేతికతను దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం అరుదైన భూమి శాశ్వత మాగ్నెట్ (%=జూపీ%) పథకాన్ని ఆమోదించింది. దీని కోసం రూ. 7,280 కోట్ల బడ్జెట్ కేటాయించింది. భారతదేశంలో హైటెక్ మాగ్నెట్లను తయారు చేయడమే దీని లక్ష్యం. ఈ మాగ్నెట్లను ఎలక్ట్రిక్ వాహనాలు, మొబైల్ ఫోన్లలో ఉపయోగిస్తారు. ఈ కొత్త ప్రణాళిక భారతదేశంలో అరుదైన-భూమి అయస్కాంతాల ఉత్పత్తికి పూర్తి దేశీయ పర్యావరణ వ్యవస్థను సృష్టిస్తుంది. ప్రస్తుతం, ఈ రంగంలో మనం ఇతర దేశాలపై ఆధారపడుతున్నాము. ఈ నిర్ణయం భారతదేశాన్ని స్వావలంబన చేస్తుంది. గుజరాత్ యాత్రికులకు కూడా కేంద్రం శుభవార్త తెలిపింది. ఓఖా నుండి కనాలస్ రైల్వే లైన్‌ను డబుల్ చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టుకు రూ. 1,457 కోట్లు ఖర్చవుతుంది. 159 కిలోమీటర్ల పొడవైన ఈ లైన్ దేవభూమి ద్వారకకు ప్రయాణించే రైళ్ల సంఖ్యను పెంచుతుంది. ఈ లైన్‌ను రెట్టింపు చేయడం వల్ల సరుకు రవాణా రైళ్లు వేగంగా నడపడానికి వీలు కలుగుతుంది. ఇది ఈ ప్రాంత అభివృద్ధిలో ఒక మైలురాయిగా నిలుస్తుంది. ఈ నాలుగు నిర్ణయాల కోసం ప్రభుత్వం మొత్తం రూ. 19,919 కోట్లు ఖర్చు చేస్తోంది. ఇది ఒకే రోజులో తీసుకున్న ముఖ్యమైన నిర్ణయం. ఇది రైల్వే, మెట్రో ప్రాజెక్టులను పరిగణనలోకి తీసుకుంది కేంద్రం. రేర్ ఎర్త్ పథకం దేశ సాంకేతికతకు కొత్త దిశానిర్దేశం చేస్తుంది. ఈ ప్రాజెక్టులు సకాలంలో పూర్తవుతాయని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ స్పష్టం చేశారు.

# రవి సినిమాలు పైరసీ చేయలేదు

## ఐ బొమ్మ కేసులో కొత్త ట్విస్ట్

## విచారణలో కీలక విషయాలు వెల్లడి



**హైదరాబాద్, నవంబర్ 26 :**

తెలుగు సినీ పరిశ్రమ ఆర్థిక మూలాలను దెబ్బకొట్టి పైరసీ వెబ్ సైట్ ఐబొమ్మ కేసులో విచారణ వేగంగా కొనసాగుతోంది. ఐదురోజుల పోలీసు కస్టడీలో సైతం నిందితుడు రవి వద్ద నుంచి కీలక సమాచారాన్ని తెలంగాణ పోలీసులు రాబట్టారు. మరి కొన్ని విషయాల్లో ఇంకా క్లారిటీ రావాల్సిన అవసరం ఉంది. తాజా మరో వారం రోజులపాటు పోలీసు కస్టడీ కోరుతూ నాంపల్లికోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. ఇదిలా ఉంటే కేసులో రోజుకో ట్విస్ట్ వెలుగు చూస్తోంది. తాజాగా నిందితుడు రవి ఏ సినిమాలు పైరసీ చేయలేదంటూ మరో బాంబు పేల్చారు పోలీసులు. ఐబొమ్మ, బప్పం పైరసీ వెబ్ సైట్‌ల ద్వారా చట్టవిరుద్ధంగా సినిమాలను పబ్లిక్ డొమైన్‌లో అందుబాటులో ఉంచడంతోపాటు, ఆయా వెబ్ సైట్ల ద్వారా గేమింగ్ యాప్‌లు, బెట్టింగ్ యాప్‌లు ప్రమోట్ చేస్తూ కోట్ల రూపాయలు సంపాదించిన మాట వాస్తవమేనని, కానీ అప్పుడే విడుదలైన కొత్త సినిమాలను పైరసీ చేయడంలో ఐబొమ్మ వెబ్ సైట్ నిర్వాహకుడు రవికి ఎటువంటి ప్రమేయం లేదని తేల్చినట్లు సమాచారం. మూవీ రూల్స్ , తమిళ్ ఎంవీ ద్వారా పైరసీ సినిమాలను కొనుగోలు మాత్రమే రవి చేసేవాడని, అలా కొనుగోలు చేసిన కొత్త సినిమాలు క్వాలిటీ తక్కువగా ఉండేవని, అలా పూర్ క్వాలిటీతో కొన్న పైరసీ సినిమాలను టెక్నాలజీ ఉపయోగించి, హెచ్ డీ క్వాలిటీలోకి మార్చి ఐబొమ్మ, బప్పం వెబ్ సైట్‌లో పోస్ట్ చేసేవాడని తేల్చారు. దీంతో సినిమా పైరసీ కేసుల నుంచి ఐబొమ్మ రవికి కాస్త ఊరట లభించినట్లయ్యింది. కానీ గేమింగ్ యాప్‌లు ప్రమోట్ చేయడం, బెట్టింగ్ యాప్ లను తన వెబ్ సైట్ ల ద్వారా ప్రమోట్ చేయడం ద్వారా కోట్లాది రూపాయలు సంపాదించడంతో రవి అడ్డంగా బుక్కైనట్లయ్యింది. ఐబొమ్మ రవి పోలీసులకు చిక్కడానికి కారణం తన గొయ్యి తానే తవ్వుకోవడం. తన డొమైన్‌ను తన సొంత అడ్రస్, ఈమెయిల్ ఐడీ, క్రెడిట్ కార్డు ఉపయోగించి కొనుగోలు చేయడమే రవి ఈజీగా ఖాకీలకు చిక్కేలా చేసింది. మొదట ఎన్‌జలా అనే కంపెనీ ద్వారా డొమైన్ రిజిస్ట్రేషన్ చేసిన రవి, ఐపీ వాల్యూమ్ అనే కంపెనీ ద్వారా హోస్టింగ్ వ్యవహారాలు మ్యానేజ్ చేసేవాడు. కంటెంట్ మ్యానేజ్మెంట్ సిస్టమ్ ద్వారా ఈ మొత్తం వ్యవస్థను నడిపించేందుకు ఔట్ సోర్సింగ్ టీమ్ ఏర్పాటు చేసినట్లుగా నిర్ధారించారు. ఇలా వీళ్లెవరికీ రవితో సంబంధాలు లేవు. ఎవరెవరు, ఎక్కడి నుంచి ఎవరి కోసం పని చేస్తున్నారో తెలియకుండా ఈ మొత్తం వ్యవహారం నడిపించాడు. ఐబొమ్మ వెబ్ సైట్‌లోకి వెళ్లి సినిమా లింక్‌పై క్లిక్ చేయగానే వెంటనే యూజర్స్ ను గేమింగ్ యాప్, బెట్టింగ్ యాప్‌లకు రీడైరెక్ట్ చేసేలా బప్పం, ఐబొమ్మ పైరసీ వెబ్ సైట్లను డిజైన్ చేశాడు. అలా యూజర్ ఎంగేజ్మెంట్ ఆధారంగా బెట్టింగ్, గేమింగ్ యాప్ కంపెనీలు రవికి డబ్బులు చెల్లించేవి. లక్ష వ్యూవర్స్‌కు ఇంత మొత్తంలో డబ్బు చెల్లించేలా ముందుగానే మాట్లడుకునేవాడు. అలా ఆయా కంపెనీల నుంచి వచ్చిన డబ్బును ఇండియాలో తన బ్యాంక్ అకౌంట్‌కు మళ్లించేవాడు. అలా వచ్చిన డబ్బును వచ్చినట్లు మంచినీళ్లలా విదేశీ పర్యటనల కోసం ఖర్చు చేసేవాడట. ఇలా పైరసీ సినిమాలు మాత్రమే కొనలేదుకానీ, మిగతా చట్టవిరుద్ధమైన గేమింగ్ యాప్ ప్రమోషన్‌లతో కోట్లు దండుకోవడం నిందితుడి కొంపముంచింది.

# లోకేష్ ఆగ్రహం

(మొదటి పేజి (తరువాయి)

మంది మంగళగిరి ప్రజా దర్బార్‌కు రావడం ఎందుకని ప్రశ్నించిన లోకేశ్, ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గంలో వారాంతాపు గ్రీవెన్స్ మీటింగులు నిర్వహించాలని, మంత్రులు కూడా టీడీపీ కార్యాలయం గ్రీవెన్స్ సెషన్లలో పాల్గొనాలని సూచించారు. పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కష్టపడిన కార్యకర్తలను మరచిపోకూడదన్నారు. వారికి ప్రాధాన్యత, గౌరవం ఇవ్వడం మా బాధ్యత. ఈ బాధ్యతను తానే తీసుకుంటానన్నారు. అని చెప్పుకొచ్చారు. జోనల్ కో-ఆర్డినేటర్లు డిస్ట్రిక్ట్ ఇన్‌చార్జ్ మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి క్లస్టర్, యూనిట్, బూత్, కుటుంబ సాధికార సారథి కమిటీలతో సమావేశాలు నిర్వహించాలని, పెన్షన్ పంపిణీ స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమాలు, క్యాడర్ రివ్యూలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాలపై వివరణాత్మక రిపోర్టులు సమర్పించాలని, నాయకత్వం రివ్యూ చేస్తుందని తెలిపారు. ప్రజల సమస్యలు నియోజకవర్గ స్థాయిలోనే పరిష్కారం కావాలని నారా లోకేష్ భావిస్తున్నారు. అయితే చాలా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు పట్టించుకోవడం లేదు. దాని వల్ల వివిధ ప్రాంతాల నుంచి తమ సమస్యలు చెప్పుకునేందుకు నారా లోకేష్ ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నప్పుడు వస్తున్నారు.

# దూసుకొస్తున్న సెన్యార్ తుఫాన్

(మొదటి పేజి (తరువాయి)

మలక్కా జలసంధి ప్రాంతాల్లో తీవ్రవాయుగుండం కొనసాగుతుందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఇది పశ్చిమ-వాయువ్య దిశగా నెమ్మదిగా కదులుతూ ఈరోజు తుపానుగా బలపడే అవకాశం ఉందని స్పష్టం చేసింది. ఇది పశ్చిమ-వాయువ్య దిశగా నెమ్మదిగా కదులుతూ మరింత బలపడే అవకాశం ఉందని వెల్లడించింది. గురువారం నుంచి మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్ళరాదని హెచ్చరించింది. అల్పపీడనం, తుపాను ప్రభావంతో శనివారం నుంచి మంగళవారం వరకు (నవంబర్ 29 నుంచి డిసెంబర్ 2) కోస్తాంధ్ర, రాయలసీమలోని పలు జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ముఖ్యంగా రైతులు అప్రమత్తమై వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, వరి కోతలు జోరుగా సాగుతున్న క్రమంలో వెంటనే కుప్పలు వేసుకోవాలని విపత్తుల నిర్వహణ శాఖ సూచించింది. పండిన ధాన్యాన్ని తడవకుండా భద్రపరచుకోవాలని, తడిసిన గింజలు మొలకెత్తకుండా, నాణ్యత కోల్పోకుండా జాగ్రత్త పడాలి సూచించింది. రంగుమారకుండా ఉండేందుకు పూర్తిగా పట్టాలతో కప్పి ఉంచాలని అన్నదాతలకు సూచించింది.

# మరో డేటా సెంటర్

(మొదటి పేజి (తరువాయి)

రిలయన్స్ ఇండస్ట్రీస్, బ్రూక్ ఫీల్డ్ సంస్థల జాయింట్ వెంచర్ అయిన జేవీ డిజిటల్ కనెక్షన్ సంస్థ ఈ డేటా సెంటర్ ను వైజాగ్ లో ఏర్పాటు చేయబోతోంది. విశాఖలో 400 ఎకరాల్లో తమ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేయబోతున్నట్లు తాజాగా జేవీ డిజిటల్ సంస్థ వెల్లడించింది. వచ్చే ఐదేళ్లలో ఇందుకోసం 11 బిలియన్ యూఎస్ డాలర్లు ఖర్చుపెట్టబోతున్నట్లు తెలిపింది. తాజాగా గూగుల్ ప్రకటించిన 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి తర్వాత దేశంలోకి రాబోతున్న రెండో అతిపెద్ద పెట్టుబడి ఇదే కావడం విశేషం. ఈ డేటా సెంటర్ ఏర్పాటు కోసం ఏపీ ఆర్థికాభివృద్ధి సంస్థతో జేవీ డిజిటల్ తాజాగా ఒప్పందం కుదుర్చుకుంది. డిజిటల్ కనెక్షన్ డేటా సెంటర్లు సజావుగా ఏఐ వర్క్‌లోడ్‌లకు మద్దతు ఇవ్వడానికి ఉద్దేశించినవని, ఇవి హైపర్‌స్కేలర్‌లు ,, ఎంటర్‌ప్రైజెస్‌లను భవిష్యత్తు-సిద్ధంగా ఉన్న వ్యవస్థలు, బలమైన సబ్‌స్టేషన్‌లు, అనవసరమైన పవర్ ఫీడ్‌లు , రాక్ డెన్సిటీలతో తదుపరి దశాబ్దపు ఆవిష్కరణలకు శక్తినివ్వడానికి శక్తినిస్తాయని జేవీ డిజిటల్ వెల్లడించింది.

## తిరుమల లాగా అమరావతిలో

# శ్రీవారి ఆలయం

## తిరుమలలోలా మాడవీధులు, పుష్కరిణి నిత్యకైంకర్యాలకు శ్రీకారం



**అమరావతి, నవంబర్ 26 :**

శ్రీవారి భక్తులకు పండుగ లాంటి వార్త. తిరుమల తరహాలోనే అమరావతిలో శ్రీవారి ఆలయం తీర్చి దిద్దేలా ప్రణాళికలు సిద్ధం అయ్యాయి. తిరుమల క్షేత్ర వైభవాన్ని అమరావతిలోనే సాక్షాత్కరించే లా రూపకల్పన చేస్తున్నారు. తిరుమల ఆలయ తరహాలోనే మాడవీధులు.. పుష్కరిణితో పాటుగా స్వామివారికి నిత్య కైంకర్యాలు, ఉత్సవాలతో నిర్వహించేందుకు నిర్ణయం జరిగింది. అమరావతి కేంద్రంగా తిరుమల తరహాలో భక్తులకు కొత్త అనుభూతి కలిగేలా కసరత్తు జరుగుతోంది. ఇందుకు ముహూర్తం ఖరారైంది. అమరావతి కేంద్రంగా శ్రీవారి ఆలయాన్ని తిరుమల తరహాలో తీర్చి దిద్దేందుకు కసరత్తు కొనసాగుతోంది. అమరావతి నిర్మాణ పనులతో పాటుగా శ్రీవారి ఆలయాన్ని అద్భుతంగా తీర్చి దిద్దేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. అమరావతిలోని ఆలయం చుట్టూ భారీ ప్రాకారం, ప్రధాన ముఖద్వారం వద్ద ఏడు అంతస్తులతో మహారాజ గోపురం, మూడు దిక్కుల్లో ఐదు అంతస్తులతో గోపురాలు, మాడ వీధులు, పుష్కరిణితో పాటు స్వామివారికి నిత్య కైంకర్యాలు, ఉత్సవాలతో అమరావతిలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రంగా తీర్చిదిద్దేలా ప్రణాళిక లు సిద్ధం చేసారు. అందులో భాగంగా ఈ ఆలయానికి రెండో ప్రాకారం నిర్మించాలని టీటీడీ నిర్ణయించింది. ఈ నెల 27న ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా ఈ పనులకు శంకుస్థాపన జరగనుంది. రేపు (గురువారం)ఉదయం 10.55 నుంచి 11.30 గంటల మధ్య ఈ కార్యక్రమం నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేసారు. కాగా, తిరుమల ఆలయం మాదిరిగానే అమరావతిలోనూ రెండో ప్రాకారం నిర్మించనున్నారు. పడమర, ఉత్తరం, దక్షిణం దిక్కుల్లో ఐదు అంతస్తులతో గాలి గోపురాలు కట్టనున్నారు. తూర్పు వైపున ఏడు అంతస్తులతో మహా రాజగోపురం నిర్మించనున్నారు. ఆలయం లోపల, మహా రాజగోపురానికి ఎదురుగా ఆంజనేయ స్వామి ఆలయం, ఉత్సవ మండపం, కోనేరు వంటివి కూడా రానున్నాయి. ఈ నిర్మాణాలతో ఆలయ వైభవం మరింత పెరగనుంది. ఇప్పటికే ప్రభుత్వం వెంకటపాలెం వద్ద ప్రధాన అనుసంధాన రహదారికి, కృష్ణా కరకట్టకు మధ్యలో 25 ఎకరాలను కేటాయించింది. దేవాలయానికి లోపలి ప్రాకారం మాత్రమే ఉండగా, ఇప్పుడు వెలుపలి ప్రాకారాన్నీ నిర్మించనున్నారు. అన్నదానం కాంప్లెక్స్, అర్చకులు, సిబ్బంది క్వార్టర్లు, రెస్ట్ హౌస్, భక్తులు వేచివుండే హాల్ వంటి నిర్మాణాల్ని రూ.20 కోట్లతో చేపడతారు. రూ.20 కోట్లతో ధ్యాన మందిరాన్ని నిర్మించేలా ప్రణాళికలు సిద్ధమయ్యాయి.



ఆదిగనపల్లి, రచ్చుమరి గ్రామాల్లో జరిగిన రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు

## రైతన్న సంక్షేమమే రాష్ట్ర సంక్షేమం

### మండల టిడిపి కన్వీనర్ వన్నారెడ్డి ..

**కనేకల్, నవంబర్ 26:**
రైతన్న సంక్షేమంగా ఉంటేనే రాష్ట్రం సంక్షేమంగా అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని టిడిపి మండల కన్వీనర్ వన్నారెడ్డి అన్నారు. మండల పరిధిలోని రచ్చుమర్రి, ఆదిగానపల్లి గ్రామంలో, వ్యవసాయ శాఖ మరియు అనుబంధ శాఖలు నిర్వహిస్తున్న రైతన్న మీకోసం కార్యక్రమంలో కణేకల్ మండలం టిడిపి అధ్యక్షులు వన్నారెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం రైతులు పెట్టుబడి తగ్గించుకుని, దిగుబడి మరియు ఆదాయం పెంచుకునే విధంగా సలహా సూచనలు తీసుకుని, దానికి అనుగుణంగా అధికారులు ప్రణాళికలు రూపొందించి మరియు రైతులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించడమే ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలియజేశారు. మాట చెప్పిన విధంగా అన్నదాత సుఖీభవ కూడా రెండవ విడత లో భాగంగా రైతుల ఖాతాల్లోకి 7000 రూపాయలు జమ చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది,సచివాలయం సిబ్బంది, మాజీ మండల కన్వీనర్ సుదర్శన్, ఖర్చుమర్రి పంచాయతీ సర్పంచ్ రుద్రమని, ఆంజనేయులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం

**యాడికి, నవంబర్ 26 :**
ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా యాడికి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్బంగా ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షుడు పాతకుట్ల బాలు మాట్లాడుతు మనమంతా ఈరోజు ఇంత స్వేచ్ఛగా హక్కులను అనుభవిస్తున్నామంటే దానికి కారణం బి.ఆర్ అంబేద్కర్ అని అదే భారత రాజ్యాంగం వల్ల సాధ్యమని కొనియాడారు హిందువులకు భవద్గీత ముస్లింలకు ఖురాన్ క్రిస్టియన్స్ కి బైబిల్ ఎంత పవిత్రమైనవి అన్ని మతాలకు హక్కులు కల్పించిన పవిత్ర గ్రంథం భారత రాజ్యాంగం అని భారతదేశంలో పుట్టడం గర్వకారణం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు చిరంజీవి , యాడికి మండల నాయకులు శ్రీరాములు., సీనియర్ నాయకులు నరసింహులు, వెంకట రాముడు, సూర్యనారాయణ, పుల్లయ్య, శ్రీనివాసులు, తిరుమలేష్, సుంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**కనేకల్, నవంబర్ 26:**
76వ భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు కనేకల్‌లో బుధవారం ఘనంగా జరిగాయి. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు వన్నారెడ్డి, వాల్మీకి రాష్ట్ర సాధికార సభ్యు లు కలేకుర్తి సుదర్శన్ ,మండల తెలుగు యువత అధ్యక్షులు బాయినేని నవీన్ సమక్షంలో జిల్లా ఎస్సీసెల్ నాయకులు హనకనహల్ అంజిబాబు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా వన్నారెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని దేశ న్యాయ దినోత్సవంగా జరుపుకుంటారని 1949 నవంబర్ 26వ తేదీన ముసాయిదా పత్రాలపై తొలి సంతకం చేస్తూ అంబేద్కర్ గారు రాజ్యాంగ ప్రతులను దేశానికి అందించారన్నారు. సమాజంలో అందరికీ సమాన హక్కులు ఆనాటి నుంచి కల్పించారని తెలియజేశారు. అన్ని వర్గాల వారు ఆ హక్కుల ద్వారా ఆర్థికంగా,రాజకీయంగా సామాజికంగా ఎదుగుతున్నారని అభిప్రాయపడ్డారు. నేడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అణగారిన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తూ వారి అభివృద్ధికి బాటలు వేస్తున్నారన్నారు. అన్ని వర్గాల వారికి విద్య, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారన్నారు. ముఖ్యంగా రాష్ట్ర దళితులకు 18497 కోట్ల రూపాయలు వాళ్ళ అభివృద్ధికి కేటాయిస్తూ వాళ్ల సంక్షేమాన్ని కోరుకుంటూ అన్ని రకాలుగా అన్ని రంగాల్లోనూ వాళ్లను అగ్రగాములుగా చూస్తున్నారని అణగారిన వర్గాల పట్ల తెలుగుదేశం పార్టీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు చూపిన మార్గంలో నడుస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ నాగమధు ,తుంబిగనూరు వన్నూరుస్వామి, హనకనహాల్ డీలర్ మారెప్ప ,తెలుగు యువత నాయకులు వాల్మీకి వసంత్, శివరాజు, సంజయ్ నగర్ ప్రసాద్, ప్రకాష్, గోపులపురం నాగరాజు ఆలూరు గంగాధర్, ముక్కన్న,జక్కలవడికి గంగాధర్ దళితులు పాల్గొన్నారు.





డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

## పెండింగ్ గ్రీవెన్స్ అర్జీలు త్వరితగతిన పరిష్కరించాలి

### కళ్యాణదుర్గం ఆర్డీవో వసంతబాబు..

**బెళుగుప్ప, నవంబర్ 26:**
పెండింగ్ లో ఉన్న గ్రీవెన్స్ అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని తహసిల్దార్ అనిల్ కుమార్, డీటీలు మధుసూదన్ రావు, గురుబ్రహ్మ, విఆర్ఓ లను ఆదేశించారు. బుధవారం పాత ఆసుపత్రి భవనంలోకి మార్పు చేసిన నూతన తహసిల్దార్ కార్యాలయ ప్రవేశానికి వచ్చిన ఆయన అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో వసంత బాబు అధికారులతో మాట్లాడుతూ ముఖ్యంగా గ్రామాల్లోని ప్రజా సమస్యలను మండల స్థాయి రెవిన్యూ డివిజన్ స్థాయిలోనే పరిష్కరించుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. నేరుగా జిల్లా కేంద్రానికి వెళ్లి గ్రీవెన్స్ అర్జీలను ఇవ్వరాదని మండలం, రెవెన్యూ డివిజన్ స్థాయిలోనే పరిష్కరించే విధంగా చూడాలన్నారు. అలాగే ఈ నెల 30వ తేదీ లోపు ఇళ్ళు లేని పేదలు సచివాలయాలలో దరఖాస్తు చేసుకుంటే ప్రభుత్వము ఇళ్లను మంజూరు చేస్తుందన్నారు. తదితర విషయాలపై అధికారులతో చర్చించారు. ఈ సమావేశంలో తహసిల్దార్ అనిల్ కుమార్, డీటీలు మధుసూదన్ రావు, గురుబ్రహ్మ, ఆర్ఐ నగేష్, వీఆర్వోలు రమేష్ ఈశ్వర్ రెడ్డి ఎర్రి స్వామి,మధు,ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.



తహసిల్దార్ కార్యాలయంలో అధికారులతో మాట్లాడుతున్న ఆర్డీఓ సంతబాబు

# దేశం గర్వించదగ్గ నాయకుల్లో అంబేద్కర్ ఒకరు

### పామిడిలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం .. ఎస్ఐ రవిప్రసాద్..

**పామిడి, నవంబర్ 26:**
అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతోనే ప్రస్తుత వ్యవస్థ నడుస్తోందని, దేశం గర్వించదగ్గ నాయకుల్లో ఆయన ఒకరని ఎస్ఐ రవిప్రసాద్ కొనియాడారు. భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఎస్ఐ రవిప్రసాద్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకుని అభివృద్ధి సాధించాలని పిలుపునిచ్చారు. గ్రామపంచాయతీ జూనియర్ అసిస్టెంట్స్ ఖాజామొయినుద్దీన్, రవి మాట్లడుతూ దేశానికి రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ మహోన్నతుడని తెలియజేస్తూ రాజ్యాంగం యొక్క విశిష్టతను వివరించారు. ఎస్సీ, ఎస్టీ, బిసి సంఘాల నాయకులు మాట్లాడుతూ పేదవారు ధనికులంతా సమానమేనని కుల మత వర్గ బేధాలు లేకుండా రాజ్యాంగంలో ఓటుహక్కును పొందుపరచిన అంబేద్కర్ మహనీయుడన్నారు. అణగారిన కులంలో జన్మించి ఉన్నత విద్యనభ్యశించిన అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి దేశానికే ఆదర్శంగా నిలిచారని వెల్లడించారు. అనంతరం భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో బిఎస్పీ, టిడిపి, వైసీపీ, జనసేనపార్టీ, ఎమ్మార్పీఎస్, మాలమహానాడు, దళిత, ఎస్సీ, ఎస్టీ, బిసి సంఘాల నాయకులు, గ్రామపంచాయతీ, సచివాలయాల, ఉద్యోగులు,



భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం పోస్టర్లు ఆవిష్కరిస్తున్న దృశ్యం



అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎస్ఐ రవిప్రసాద్



చిన్న వెంకట నాయుడును పరామర్శిస్తున్న వైసిపి మండల కన్వీనర్ సంజీవరాయుడు ,వైసిపి నాయకులు

## సీనియర్ వైకాపా నాయకుడికి పరామర్శ

**యాడికి, నవంబర్ 26 :**
యాడికిమండలం చందన గ్రామ పంచాయతీ పరిధి పచ్చారు మేకలపల్లి గ్రామానికి చెందిన సీనియర్ వైకాపా నాయకుడు పరిమి చిన్నవెంకటనాయుడు అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులో చికిత్స పొంది బుధవారం స్వగ్రామానికి రావడంతో సమాచారం తెలుసుకున్న వైకాపా నాయకులు ఆయనను పరామర్శించారు. పరామర్శించిన వారిలో మండల కన్వీనర్ సంజీవరాయుడు రాగుల వెంకటరామిరెడ్డి రామాంజనేయులు నాగరాజు జగదీశ్వర్ నాయుడు రామాంజనేయులు మనోహర్ రెడ్డి నాగేష్ తదితరులు ఉన్నారు.



విద్యార్థులతో మురళీకృష్ణ రెడ్డి

## అనంత గోజూరియో విద్యార్థుల ప్రతిభ

**అనంతపురం కల్చరల్, నవంబర్ 26 :**
69వ స్కూల్ గేమ్స్ రాష్ట్రస్థాయి అండర్ 14, 17, 19 బాల బాలికల కరాటే పోటీలను రాజమహేంద్రవరంలోని ఎస్కెవిటి కళాశాలలో డిఐబి దిలీప్‌కుమార్ ప్రారంభించారు. నాలుగు రోజులపాటు జరిగే పోటీలకు పలు జిల్లాల నుండి సుమారు 550 మంది క్రీడాకారులు హాజరయ్యారు. ఈ పోటీలలో అనంతపురం జిల్లాకు చెందిన గోజూరియో కరాటే, కొబుడో స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో అండర్ -17 బాలుర విభాగంలో వి. లక్ష్మీ నరసింహ రెడ్డి 82 కిలోల కేటగిరీలో కాంస్య పతకం, బాలికల విభాగంలో వి. హాసిని రెడ్డి 68 కిలోల కేటగిరీలో స్వర్ణ పతకం, అండర్ 14 బాలుర విభాగంలో ఈ. సుదీప్ రెడ్డి 45 కిలోల కేటగిరీలో కాంస్య పతకం, ఎన్..జ్యోత్ సాయి ప్రశాంత్ 60 కిలోల కేటగిరీలో కాంస్య పతకం సాధించారు. వీరిలో అండర్ -14 విభాగం వారు డిసెంబరు నెలాఖరులో భూపాల్‌లో జరుగు జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ లో పాల్గొంటారు. అండర్ -17 విభాగం వారు జనవరి మొదటి వారంలో పూణేలో జరుగు జాతీయ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్‌లో పాల్గొంటారని కోచ్ వి. మురళీకృష్ణ రెడ్డి, బ్లాక్ బెల్ట్ సెవెన్త్ డాన్ జపాన్ తెలియజేశారు

# పంపనూరులో వైభవంగా సుబ్రహ్మణ్యషష్ఠి

### పంపనూరు నుంచి అనంతపురం వరకు స్వామివారి ఊరేగింపు..

**ఆత్మకూరు, నవంబర్ 26:**
పంపనూరు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో సుబ్రహ్మణ్య షష్ఠి ఉత్సవాలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా శ్రీ వల్లి దేవసేన సమేత స్వామి వారి కళ్యాణం ఉత్సవం వైభవంగా జరిగింది. సాయంకాలం స్వామివారి ఉత్సవమూర్తులను వాహనంపై ఉంచి పంపనూరులో ఊరేగింపు జరిపారు. అక్కడ నుంచి ఉత్సవాలను అనంతపురం నగరం తీసుకెళ్లి నగర ఉత్సవం నిర్వహించారు. కేరళ రాష్ట్రంలోని మల్లాపురం కళాకారులను పిలిపించి నగర ఉత్సవానికి కొత్త శోభ తీసుకువచ్చారు. ప్రజలు ఈ కళాకారులతో సెల్ఫీలు, గ్రూప్ ఫోటోలు తీయించుకోవడానికి పోటీపడ్డారు. స్వామివారి నగర ఉత్సవం తిలకించడానికి భక్తులు భారీగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది ఆలయ అన్నదాన సమితి, ఎంపీడీవో ఇతర ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు. కళ్యాణోత్సవం సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదాన సమితి అన్నదానం నిర్వహించింది.



నగరోత్సవంలో కేరళ కళాకారుల విన్యాసాలు



పంపనూరు నుంచి అనంతపురం బయలుదేరిన శ్రీ సుబ్రహ్మణ్య స్వామివారి నగరోత్సవం.

# సన్ రైజర్స్ పాఠశాలలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

### బి.ఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళి.. విద్యార్థులతో భారత రాజ్యాంగ ప్రతిజ్ఞ..

**బెళుగుప్ప, నవంబర్ 26:**
బెళుగుప్ప సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ మారెన్న అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత విశ్రాంతి ఉపాధ్యాయులు సిరిపురం నాగరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.మొదట కరెస్పాండంట్ మారెన్న, విశ్రాంతి ఉపాధ్యాయులు నాగరాజు ఉపాధ్యాయ బృందం విద్యార్థులతో కలిసి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత ఒక నిర్దిష్టమైన పాలనను అందించాలన్న ఉద్దేశంతో దేశంలోని మేధావులంతా వివిధ దేశాల రాజ్యాంగాన్ని పరిశీలించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిర్వహణలో 11 సార్లు సమావేశం నిర్వహించి 165 రోజుల చర్చ జరిగిన అనంతరం రాజ్యాంగం రచనకు రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు తో రాజ్యాంగాన్ని రచించారు. 1949 నవంబర్ 26న మన రాజ్యాంగం పరిషత్తులో ఎంపిక చేసుకొని శాసనంగా రూపొందించబడిందన్నారు. 1950 జనవరి 26 నుండి భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని అమరావతిలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు, మంత్రి వర్గం పర్యవేక్షణలో విద్యార్థులకు నిర్వహించిన మాక్ అసెంబ్లీ ని ఐఎఫ్పి ప్యానెల్ లో విద్యార్థులకు చూపించారు. చివరగా భారత రాజ్యాంగ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ మారెన్న, విశ్రాంతి ఉపాధ్యాయులు సిరిపురం నాగరాజు, పాఠశాల డైరెక్టర్లు నాగభూషణ,తిప్పేస్వామి, ఉపాధ్యాయ బృందం సంధ్య, భారతి, శైలజ,రషీద, ఎర్రిస్వామి, మమత,నాగవేణి, శిరీష, మాల శ్రీ, నవీన,అంజలి, తదితరులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సిరిపురం నాగరాజు




మాట్లాడుతున్న 2వ తరగతి విద్యార్థిని కీర్తన. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న కరస్పాండెంట్ మారెన్న, విశ్రాంత ఉపాధ్యాయులు నాగరాజు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు

# శ్రీ కొత్త వెంకటరమణ స్వామి ఆలయంలో ధ్వజస్తంభం పనులు ప్రారంభం

**యాడికి, నవంబర్ 26 :**
యాడికి మండల పరిధిలోని కమలపాడు పంచాయతీ చింతరాయపల్లి గ్రామ సమీపంలో ఉన్న స్వయంభుగా వెలసిన శ్రీ లక్ష్మీ కొత్త వెంకటరమణ స్వామి (కొత్త రాయుడు) స్వామి గుడిలో ధ్వజస్తంభము శిధిలమైనది అలాగే అభివృద్ధి కార్యక్రమాలు మొదలు పెట్టడం జరిగిందని ఆలయ అభివృద్ధి కమిటీ వారు తెలియజేశారు కళ్యాణకట్టను విస్తరించి నూతన ధ్వజస్తంభము ఏర్పాటు చేసివిధంగా దాదాపుగా 12 లక్షల రూపాయల అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలియజేశారు పూజలు నిర్వహించి కార్యక్రమం మొదలుపెట్టారు అనంతరం దాతలు భక్తులు సహకారంతో ఘనంగా పూజాధి కార్యక్రమాలు చేపట్టారు లక్ష్మీ కొత్త వెంకటరమణ స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ గంగవరం చంద్రయ్య శెట్టి గంగవరం రాజశేఖర వారు తెలిపారు.



చింతలయపల్లిలో శ్రీ లక్ష్మీ కొత్త వెంకటరమణ స్వామి ఆలయం వద్ద ధ్వజస్తంభం, ఆలయ అభివృద్ధి పనులు ప్రారంభం చేసిన దృశ్యం.



ఆలయ అభివృద్ధి పనులపై చర్చిస్తున్న నిర్వాహకులు



రైతులకు కరపత్రాలు అందిస్తున్న నాయకులు అధికారులు

## రైతన్న మీకోసం కార్యక్రమానికి అపూర్వ స్పందన

### ఆలూడిలో రైతన్న మీకోసం కార్యక్రమం..

**అగళి, నవంబర్ 26 :**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతన్న మీకోసం కార్యక్రమానికి అపూర్వ స్పందన లభిస్తోందని స్థానిక నాయకులు పేర్కొన్నారు. మండల పరిధిలోని ఆలూడి గ్రామంలో బుధవారం రైతన్నా మీకోసం కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులతో పాటు అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ పథకంలో భాగంగా రైతుల ఖాతాలో జమ చేసిన వారి ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందించి వివరించారు. ఒకవేళ పథకానికి అర్హత ఉండి కూడా ఎవరికైనా ఈ పథకంలో డబ్బులు జమ కాని వారు ఆయా గ్రామ సచివాలయ పరిధిలోని రైతు భరోసా కేంద్రం సిబ్బందిని సంప్రదించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు మాస్టర్ నరసింహప్ప,రాజు,మండల జనసేన పార్టీ అధ్యక్షుడు భాను ప్రకాష్, వీఆర్వో నరసింహమూర్తి, వీఆర్ఏ మంజునాథ్,రైతులు తదితరులు పాల్గొన్నారు.



దొమ్మరాహట్టిలో ఇంటింటా కరపత్రాలు అందిస్తున్న నాయకులు

## రైతన్న మీకోసం కార్యక్రమం

### యూనిట్ ఇంచార్జ్ వెంకటేష్ ..

**రొళ్ల, నవంబర్ 26 :**
రొళ్ల మండలం హులికుంట పంచాయితీ దొమ్మరహట్టి గ్రామం లో రైతన్న మీకోసం కార్యక్రమం లో యూనిట్ ఇంచార్జ్ వెంకటేష్ పాల్గొని కరపత్రాలను ప్రజలకు అందజేసారు.ఈ కార్యక్రమములో యూనిట్ ఇంచార్జ్ వెంకటేష్ ఆధ్వరంలో దొమ్మరాహట్టి గ్రామంలో రైతన్న సేవలో మన మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శీనప్ప లక్ష్మీనారాయణ వెంకటేష్ బూత్ ఇంచార్జ్ హరికృష్ణ పాల్గొన్నారు.వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.



మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి మృతదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న గుండుమల

## మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డికి నివాళి

**రొళ్ల, నవంబర్ 26 :**
మండల పరిధిలోని గుడ్డుగురికి మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి బుధవారం మృతుడు స్వగృహానికి వెళ్లి కృష్ణారెడ్డి భౌతికయానికి పూలమాల వేసి నివాళి లర్పించారు. ఈసందర్భంగా కుటుంబం సభ్యులను ఓదార్చి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఈకార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి,మండల పార్టీ కన్వీనర్ జి కె ఈరన్న, మాజీ క్లస్టర్ ఇంచార్జ్ భరత్, క్లస్టర్ కో కన్వీనర్ మారుతీ పాల్గొన్నారు.

## బాలుడి అదృశ్యం

**తలుపుల, నవంబర్ 26:**
మండల పరిధిలోని గరికపల్లెకి చెందిన హర్షవర్దన్(4) బుధవారం కనిపించకుండాపోయాడు. గరికపాటికి చెందిన గంగాధర్ చంద్రకళ కుమారుడు హర్షవర్ధన్ బుధవారం కనిపించకుండా పోవడంతో విషయాన్ని తెలుసుకున్న కదిరి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ బి రామకృష్ణారెడ్డి కదిరి ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లారు. . ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ వెంటనే ఈ బాలుని ఆచూకీ కనిపెట్టాలని కదిరి గ్రామీణ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగేంద్రను ఆదేశించారు. దీంతో ఆయన బుధవారం సాయంత్రం గ్రామాన్ని సందర్శించి బాలుడి తల్లిదండ్రులు,గ్రామస్థుల నుండి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ బాలుడి ఆచూకీ కనుగొంటామని ఆందోళన చెంద రాదని అన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



హర్షవర్ధన్



గరికపల్లెలో విచారణ జరుపుతున్న సిఐ నాగేంద్ర

## మ్యుటేషన్లు, పిజిఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారంలో వేగం పెంచండి

### భూముల రీ సర్వే ప్రక్రియపై ప్రత్యేక దృష్టి .. జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ..

**బత్తలపల్లి, నవంబర్ 26:**
మ్యుటేషన్లు, పిజిఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారంలో, భూముల రి సర్వే ప్రక్రియ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ రెవెన్యూ అధికారులకు ఆదేశించారు. బుధవారం మండల తాహసిల్దార్ కార్యాలయం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ముఖ్యంగా కార్యాలయంలోని రికార్డుల గదిని పరిశీలించి, పాత రికార్డుల నిర్వహణ, ఫైలింగ్ విధానాలపై ఆరా తీశారు. అనంతరం కార్యాలయ సిబ్బందితో జెసి మాట్లాడుతూ రికార్డు నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు, రికార్డుల పనితీరు మెరుగుపరచాలని ఆదేశించారు. సిబ్బంది పనితీరును సమీక్షిస్తూ, గ్రామ రెవిన్యూ అధికారుల పనిని అడిగి తెలుసుకున్నారు. భూముల సంబంచిన మ్యుటేషన్, పిజిఆర్ఎస్ ద్వారా ప్రజల నుండి అందిన ఫిర్యాదులను ఏ విధంగా పరిష్కరించాలనే అంశాలపై అధికారులను ప్రశ్నించారు. పెండింగ్ లో ఉన్న మ్యుటేషన్ లు, ఫిర్యాదులను వేగంగా పారదర్శకంగా పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. అనంతరం మండల పరిధిలో జరుగుతున్న భూముల రీ సర్వే ప్రక్రియ పురోగతి గురించి జాయింట్ కలెక్టర్ ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. రీ సర్వే తో పాటు మండలంలోని వివిధ భూ సమస్యల గురించి తెలుసుకొని వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని రెవిన్యూ సిబ్బందికి ఆదేశించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ధర్మవరం రెవెన్యూ డివిజనల్ అధికారి మహేష్, బత్తలపల్లి తహసిల్దార్ స్వర్ణలత, కార్యాలయ సిబ్బంది, గ్రామ రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు పాల్గొన్నారు.



తహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేస్తున్న జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

## సంకెపల్లిలో "రైతన్న మీకోసం" కార్యక్రమం

**ముదిగుబ్బ, నవంబర్ 26:**
సంకేపల్లి గ్రామంలో బుధవారం 'రైతన్న మీకోసం" కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని అమలు చేస్తున్న ఈ కార్యక్రమంలో భాగంగా అధికారుల బృందం ఇంటింటా సర్వే చేసి రైతుల సమస్యలు, అవసరాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో వ్యవసాయ అనుబంధ శాఖలు అమలు చేస్తున్న పలు పథకాల గురించి రైతులకు వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ విత్తనాలు, ఎరువులు, పంట బీమా, నష్టపరిహారం, పంటల సలహా వంటి సేవలు రైతులకు ఎంత వేగంగా చేరుతున్నాయో తేల్చుకునే దిశగా సర్వే చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సందేశాన్ని రైతులకు చదివి వినిపించారు. రైతు క్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, పంట దశల వారీగా రైతులకు సాంకేతిక సలహాలు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని సందేశంలో పేర్కొన్నారు. కార్యక్రమానికి %వీణా% శకుంతల, వ్యవసాయాధికారి రవీంద్ర, వ్యవసాయ సిబ్బంది ఆషా, భువనేశ్వరి, ప్రియాంక, నాగరాజు హాజరై రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడారు. గ్రామంలోని పలువురు రైతులు తమ సమస్యలు, పంట పరిస్థితులు, ఎదురవుతున్న ఇబ్బందులను అధికారులకు తెలియజేశారు. సంకేపల్లిలో నిర్వహించిన ఈ కార్యక్రమం రైతుల్లో మంచి స్పందన రాబట్టింది. గ్రామ పర్యటనలో అధికారులు రైతుల పంటలు పరిశీలించి అవసరమైన మార్గదర్శకాలు ఇచ్చినట్లు తెలిపారు.



ప్రచారం చేస్తున్న నాయకులు



ప్రచారం చేస్తున్న నాయకులు

## దేశం గర్వించదగ్గ నాయకులలో అంబేద్కర్ ఒకరు

### ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు.. తహసిల్దార్ సుబ్బారావు, ఎంపీడీవో జి గంగాధర్, ఏవో రాజేంద్రప్రసాద్..

**అగళి, నవంబర్ 26:**
తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయాలలో బుధవారం తహసీల్దార్ సుబ్బారావు ఎంపీడీవో గంగాధర్ ఏవో రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం ను పురస్కరించుకొని ఆయా కార్యాలయాలలో రాజ్యాంగ రచయిత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తాసిల్దార్ సుబ్బారావు మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతోనే ప్రస్తుత వ్యవస్థ నడుస్తోందని తెలియజేస్తూ దేశం గర్వించదగ్గ నాయకుల్లో ఆయన ఒకరని వారి సేవలను కొనియాడారు. ఎంపీడీవో గంగాధర్ ఏవో రాజేంద్రప్రసాద్ అంబేద్కర్ ఆశయాలకు గుణంగా ఉంటామని సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకుని అభివృద్ధి సాధించాలని పిలుపునిచ్చారు.దేశానికి రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ మహెూన్నతుడని తెలియజేస్తూ రాజ్యాంగం యొక్క విశిష్టతను వివరించారు.పేదవారు ధనికులంతా సమానమే నని కుల మత వర్గ బేధాలు లేకుండా రాజ్యాంగంలో ఓటుహక్కును పొందుపరచిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు.అణగారిన కులంలో జన్మించి ఉన్నత విద్యనభ్యశించిన అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి దేశానికే ఆదర్శంగా నిలిచారని వెల్లడించారు.అలాగే పి బ్యాడిగెర పంచాయతీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి స్వీట్లు పంచిపెట్టారు.అనంతరం విద్యార్థులతో మాక్ అసెంబ్లీ నిర్వహించారు.ఈ కార్యక్రమాలలో తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది,ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, పాఠశాలసిబ్బంది, సచివాలయాల సిబ్బంది, పంచాయతీకార్యదర్శులుతదితరులు పాల్గొన్నారు.



రాజ్యాంగం, అంబేద్కర్ చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న దృశ్యం





కార్యాలయంలో సిబ్బందితో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎంపీడీవో జి.గంగాధర్. విద్యార్థులతో మాక్ అసెంబ్లీ నిర్వహిస్తున్న ఎంఈఓ

## రాజ్యాంగమే చట్టాలకు ఊపిరి

### ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు..

**హిందూపురం, నవంబర్ 26 :**
భారతదేశంలో ప్రతి చట్టానికి భారత రాజ్యాంగమే ఊపిరని అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ పేర్కొన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం అదనపు జిల్లా కోర్టు ఆవరణలో ఏడిజె తో పాటు న్యాయమూర్తులు వెంకటేశ్వర్లు నాయక్, లలిత లక్ష్మీ హారిక కోట, రమణయ్యలు రాజ్యాంగ పీఠిక ఆధారంగా రూపొందించిన ప్రతిజ్ఞను వివిధ న్యాయస్థానాల సిబ్బందితో చేయించారు. దీనికి తోడు బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వన్నేరువప్ప, రామచంద్రప్పల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ ను కట్ చేశారు. న్యాయవాదులు భారత రాజ్యాంగం యొక్క మూలం, రాజ్యాంగం పౌరులకు కల్పించిన హక్కులు, బాధ్యతలు, చట్టాలు రూపొందించిన తీరు తదితర అంశాలను వివరించారు. భారత రాజ్యాంగ నిర్మాణానికి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. రాజ్యాంగ అనుసారం ప్రతి ఒక్కరూ వ్యవహరించాలని సూచించారు. కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు. అదేవిధంగా సప్తగిరి పిజి, డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో ప్రిన్సిపాల్ లు శ్రీనాథ్ రెడ్డి, మంజునాథ్ పరిపాలన అధికారి గంగిరెడ్డి ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి రాజ్యాంగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. దీనికి తోడు పలు విద్యాసంస్థల్లో సైతం రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించి భారత రాజ్యాంగాన్ని రూపొందించిన తీరు, అమలు తదితర అంశాల గురించి వివరించారు.



ప్రతిజ్ఞ చేస్తున్న న్యాయమూర్తులు



రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా కేక్ కట్ చేస్తున్న న్యాయవాదులు



అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రతిజ్ఞ చేస్తున్న నాయకులు

## దేశ నిర్మాణానికి రాజ్యాంగమే దీపిక

### ఘనంగా రాజ్యాంగ దినోత్సవం.. తుమ్మల మనోహర్..

**ముదిగుబ్బ, నవంబర్ 26:**
79వ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ముదిగుబ్బ మండలంలో బుధవారం రాజ్యాంగ పరిరక్షణ ప్రతిజ్ఞతో వేడుకలు వైభవంగా నిర్వహించారు. హైస్కూల్ సర్కిల్ వద్ద డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్, విద్యాశాఖ అధికారులు రమణప్ప, వెంకటాచలపతి, అంబేద్కర్ పరిరక్షణ సమితి నాయకులు రంగనాయకులు పూలమాలలు అర్పించారు. ఈ సందర్భంగా తుమ్మల మనోహర్ మాట్లాడుతూ "దేశ నిర్మాణానికి రాజ్యాంగమే పవిత్ర గ్రంథం. ప్రతి పౌరుడు హక్కులను గౌరవించి, బాధ్యతలను నిజాయితీగా నిర్వహించినప్పుడే ప్రజాస్వామ్యం మరింత బలోపేతం అవుతుంది" అని పేర్కొన్నారు. 1949 నవంబర్ 26 భారత చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే రోజు అని, అంబేద్కర్ నాయకత్వంలో రూపుదిద్దుకున్న రాజ్యాంగం దేశ సమగ్రతకు, సామాజిక న్యాయానికి పునాది వేసిందని గుర్తుచేశారు. రాజ్యాంగ రూపకల్పనకు రెండు సంవత్సరాలు, 11 నెలలు, 18 రోజులు పట్టడం, ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగంగా నిలవడం భారత ప్రజాస్వామ్య శక్తిని ప్రతిబింబిస్తుందని చెప్పారు. పౌరసత్వం, ఎన్నికలు, తాత్కాలిక నిబంధనల వంటి కీలక ప్రవిధానాలు ఆమోదించిన రోజునుంచే అమల్లోకి వచ్చిన విషయాన్ని వివరించారు. అనంతరం ప్రజలతో కలిసి రాజ్యాంగ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించారు. సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం వంటి రాజ్యాంగ విలువలను కాపాడాలని, సమాజంలో సామరస్యం నెలకొల్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిష్ రామంజి, చంద్ర, ఆనంద్, రామయ్య, మల్లెల నారాయణస్వామి, మండల ఎంఈఓలు, అంబేద్కర్ పరిరక్షణ సమితి సభ్యులు, టిడిపి కార్యకర్తలు, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న తహసీల్దార్ షేక్షావలి

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**రొళ్ల, నవంబర్ 26 :**
స్థానిక రెవిన్యూ కార్యాలయం లో బుధవారం రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోన్నారు. ఈసందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల లేసి నివాళు లు అర్పించిన. ఈసందర్భంగా తహసీల్దార్ షేక్షావలి మాట్లాడుతు రాజ్యాంగ దినోత్సవం 1949 నవంబర్ 26న రాజ్యాంగం ఆమోదించబడిందన్నారు.ఇది 1950 జనవరి 26 నుండి అమలులోకి వచ్చిందని పేర్కొన్నారు.ఈ విషయాన్ని గుర్తు చేసుకొంటూ రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దారు శ్రీ యస్ షేక్షావలి, రెవెన్యూ ఇన్ స్పెక్టర్ గిరియప్ప, సీనియర్ అసిస్టెంట్ ఉమా మంజునాథ్, మండల డెప్యూటీ సర్వేయర్ యన్.కిరణ్ కుమార్,ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

## రైతన్న మీకోసం కార్యక్రమం

**అమరాపురం, నవంబర్ 26:**
మండల పరిధిలో తమ్మడేపల్లి గ్రామ సచివాలయం రైతు సేవా కేంద్ర పరిధిలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి మంజునాథ్ మాట్లాడుతూ తమదేపల్లి గ్రామంలోని రైతుల ఇంటింటికి తిరిగి రాష్ట్ర ప్రభుత్వం తెలియజేసినటువంటి వ్యవసాయంలో 5 సూత్రాలను తెలియజేసి అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సందేశం తెలియజేసి రాబోయే ఖరీఫ్, రబీ పంట కాలాలకు సంబంధించి యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవడంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రాల అధికారులు వెటర్నరీ అసిస్టెంట్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



వ్యవసాయ సూత్రాలను తెలియజేస్తున్న వ్యవసాయ అధికారి మంజునాథ్, సిబ్బంది



తమదేపల్లిలో ముఖ్యమంత్రి సందేశం అందిస్తున్న వ్యవసాయ అధికారులు

## అమరాపురం మండల కార్యవర్గ సమావేశం

**అమరాపురం, నవంబర్ 26:**
అమరాపురం హేమ మండల సమాఖ్యలో మండల సమాఖ్య అధ్యక్షురాలు సుజాత ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఏపిఎం ముత్యాలప్ప మాట్లాడుతూ గ్రామ సంఘాల పనితీరు సి. ఐ .ఎఫ్., శ్రీనిధి, ఉన్నతి, ఎఫ్. పి. ఓ. విజిలెన్స్ బిల్డింగ్ ప్రాజెక్ట్ కార్యక్రమాలపై ఈ.సీ. సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈ.సీలు నాగరాజు, గోపాలకృష్ణ, భాస్కర్ ,వీరేష్, ఎఫ్. పి. ఓ. సి శ్రీనివాసులు, అకౌంటెంట్ వరలక్ష్మి,, ఎఫ్ పి ఓ అకౌంటెంట్ కెంచమ్మ మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న ఏపీఎం ముత్యాలప్ప, అధ్యక్షురాలు సుజాత సమావేశంలో మాట్లాడుతున్న సిసి నాగరాజు



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

## అంబేద్కర్ స్ఫూర్తితో యువత ముందుకు నడవాలి

**టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి మొట్రు రామాంజనేయులు**

**పెద్దకడబూరు, నవంబర్ 26 :**
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో యువత ముందుకు నడవాలని టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి మొట్రు రామాంజనేయులు, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి విల్సన్ పిలుపునిచ్చారు. బుధవారం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పెద్దకడబూరు గ్రామంలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ పాలనలో రాజ్యాంగం ఒక దిక్సూచి లాంటిదన్నారు. భారత రాజ్యాంగ పరిరక్షణ అందరి సామాజిక బాధ్యతగా గుర్తించుకోవాలని హితవు పలికారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ సభ్యులు బాబు, పవన్, ఆరోగ్య స్వామి, బజారప్ప, చంటి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

**కోసిగి, నవంబర్ 26 :**
కోసిగి తోపాటు మండల పరిధిలోని పలు గ్రామాలలోనూ, పలు పాఠశాల్లోనూ బుధవారం నాడు 76వ భారత రాజ్యంగా దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోసిగి మోడల్ స్కూల్లో, బాలుర హైస్కూల్లో అంబేద్కర్ చిత్రపటానికి పూజలు చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఏపీ మోడల్ స్కూల్లో వ్యాసరచన క్విజ్ పోటీలు వకృత్వాపు పోటీలు నిర్వహించి విజేతలకు చైర్మన్ చేత బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఏపీ మోడల్ స్కూల్ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ వెంకట రమణ బాలుర హైస్కూల్ హెచ్ఎమ్ రమేష్ మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణ, సమానత్వం, సామాజిక న్యాయం, మానవ హక్కుల విలువలను ప్రజల్లో విస్తృతంగా చాటిచెప్పడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యమని వారు అన్నారు అంతే కాకుండా రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులు, ప్రాథమిక విధులు, ఆదేశిక సూత్రాలు,శాసనములు తయారు చేయుటన్యాయ వ్యవస్థ ఏర్పాటు మరియు రక్షణ వ్యవస్థనుకూడా రాజ్యాంగంలో పొందుపరచడం జరిగిందన్నారు. ఈ యొక్క రాజ్యాంగాన్ని దేశ ప్రజలు అయినటువంటి మనము గౌరవించి.బీసీ ,ఎస్సీ, ఎస్టీ ,మైనార్టీకులాలు రాజ్యాంగ పరిరక్షణలోభాగము అవ్వాలని పిలుపునిచ్చారు .యువత రాజ్యాంగ స్ఫూర్తిని స్వీకరించి మంచి సమాజ నిర్మాణం లో ముందుండాలని వారు కోరారు ఇందులో అపి మోడల్ చైర్మన్ లక్ష్మీ నారాయణ, ఉపాధ్యాయులు ఆదినారాయణ రాజశేఖర్, గోపి నాగేశ్వరరావు కృష్ణవేణి, హిమబిందు,సాయికుమారి నాగార్జున తదితరులు పాల్గొన్నారు.




అంబేద్కర్ చిత్రపటానికి పూజలు నిర్వహించిన మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు

### ఘనంగా అయ్యప్ప స్వాముల ఇరుముడి

**కోసిగి, నవంబర్ 26 :**
కోసిగి మండలంలో పల్లెపాడు గ్రామంలో అయ్యప్ప స్వాములు గురువారం నాడు శ్రీ ఆంజనేయస్వామి గుడి దగ్గర ఇరుముడి ధరించి అయ్యప్ప స్వామి సన్నిధికి బయలుదేరారు. ఈ కార్యక్రమంలో కోసిగి మండల అధ్యక్షులు పల్లెపాడు రామిరెడ్డి కోసిగి మాజీ సర్పంచ్ ముత్తురెడ్డి పాల్గొని స్వాములకు సుమాంజలలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో గురుస్వామి లక్ష్మీ రెడ్డి దయాకర్, రాజేంద్ర నాయుడు, వెంకటేష్ మాలపల్లి రాజు రమేష్ భావన అరుణ స్వాములు ఇరుముడి ధరించి శబరిమల కు బయలు దేరిన వారిలో ఉన్నారు.



## ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించండి

**అదోని డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ బాలకృష్ణరెడ్డి**

**కోసిగి, నవంబర్ 26 :**
ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆదోని డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ బాలకృష్ణ రెడ్డి పంచాయతీ అధికారులకు, సిబ్బందికి సూచించారు. బుధవారం నాడు కోసిగి మండలంలో పరిధిలోని సాతనూరు, దుద్ది, కోసిగి , గ్రామాలను సందర్శించి పలు పంచాయతీ కార్యక్రమాలు, శుభ్రత చర్యలనుఅయన పరిశీలించారు. ఈ సందర్భంలో ఆయన గ్రామాల్లో శానిటేషన్, డోర్ టు డోర్ కలెక్షన్, గ్రీన్ అంబాసిడర్ల జీతాలు, వెర్మీ కంపోస్ట్ తయారీ, పబ్లిక్ టాయిలెట్ వినియోగం, బహిరంగ మల విసర్జన నిషేదించడం, విజిబుల్ విలేజ్ నిర్వహణ, ఇంటి మరుగుదొడ్ల నిర్మాణం, ఓవర్ హెడ? సర్వీస్ రిజర్వాయర్ల శుభ్రత, వీధుల పరిశుభ్రత, సాలిడ్ వెల్త్ ప్రాసెసింగ్ సెంటర్ల కార్యకలాపాలు, డ్రైనేజీల శుభ్రపరచడం, చెత్త కుప్పల తొలగింపు వంటి అంశాలను పరిశీలించారు. అందరు పంచాయతీ అభివృద్ధి అధికారులు ప్రతిరోజు ఉదయం 7 గంటలకు తప్పనిసరిగా గ్రామాలను సందర్శించి, డోర్ టూ డోర్ కలెక్షన్లు చెత్త పారవేయడం,డ్రై వేస్ట్ విక్రయం,గ్రీన్ అంబాసిడర్ల హాజరు, చెత్త కుప్పల తొలగింపు వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆయన ఆదేశించారు. అనంతరం ఎంపిడిఓ కార్యాలయములో పంచాయతీ అభివృద్ధి అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ట్యాక్స్ మరియు నాన్-ట్యాక్స్ వసూళ్లపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అందించిన సౌకర్యం మేరకు అన్ని పన్నులు తప్పనిసరిగా స్వర్ణ గ్రామపంచాయతీ పోర్టల్ ద్వారా మాత్రమే చెల్లింపు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ప్రజలకు సేవలు అందించే అన్ని పంచాయతీ కార్యాలయాలులో, పంచాయతీ అభివృద్ధి అధికారులు పూర్తిగా అందుబాటులో ఉండాలని, ప్రజా సేవలపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని సూచనలు జారీ చేశారు. అనంతరం ఆయన సాతనూరు దగ్గర ఉన్న సి పి డబ్ల్యు ఎస్ స్కీమ్ సందర్శించి నీటి కెపాసిటీ, నీటి శుభ్రత, గ్యాస్ క్లోరైనేషన్ , శాండ్ ఫిల్టర్ బెడ్స్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమం లో మండల పరిషద్ అభివృద్ధి అధికారి మహబూబ్ బాష, గ్రామీణ మంచి నీటి సరఫరా ఇంజినీర్ తిమ్మరాజు, డిప్యూటీ మండల పరిషద్ అభివృద్ధి అధికారి ఈశ్వరయ్య స్వామి, పంచాయతీ అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.



సాతనూరు స్కీమ్ ను సందర్శించిన డివిజన్ పంచాయతీ అధికారి బాలకృష్ణరెడ్డి



కార్యక్రమంలో మాట్లాడుతున్న కరస్పాండెంట్ గోవిందరెడ్డి, రాజ్యాంగ దినోత్సవం వేడుకల్లో పాల్గొన్న బాల బాలికలు

## రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత

### రెయిన్‌బో ఇంగ్లీషు మీడియం ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ గోవిందరెడ్డి..

**పెద్దకడబూరు, నవంబర్ 26 :**
భారత రాజ్యాంగ పరిరక్షణ అందరి సామాజిక బాధ్యతగా గుర్తించుకోవాలని రెయిన్‌బో ఇంగ్లీషు మీడియం ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ గోవిందరెడ్డి స్పష్టం చేశారు. బుధవారం పెద్దకడబూరు గ్రామంలోని రేయిన్ బో ఇంగ్లీషు మీడియం ఉన్నత పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ గోవిందరెడ్డి, ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, ఉపాధ్యాయులు జె. పుల్లయ్య, గోపాలకృష్ణ, నూర్, శ్యామ్యూల్, అశోక్ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు శ్రమించి రూపొందించి భారత ప్రభుత్వానికి రాజ్యాంగ రచన కమిటీ అప్పగించిందని, భారత రాజ్యాంగాన్ని 1949, నవంబర్ 26న ప్రభుత్వం ఆమోదించిందని గుర్తు చేశారు. భారతదేశం బిన్నత్వంలో ఏకత్వం సాధించేందుకు రాజ్యాంగమే ప్రధాన స్ఫూర్తి అని అన్నారు. ప్రతి పౌరుడు భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను అనుభవిస్తూ విధులను సక్రమంగా నిర్వర్తించాలని కోరారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగాన్ని పరిరక్షించుకొంటూ రాజ్యాంగ స్ఫూర్తితో నడుచుకోవాలని తెలిపారు. అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తితో నేటి బాలలే రేపటి పౌరులుగా ఎదగాలని హితవు పలికారు. అనంతరం పాఠశాలలో నిర్వహించిన ఎస్ఏ - 1 పరీక్షలలో టాపర్ గా నిలిచిన విద్యార్థులకు కరస్పాండెంట్ గోవిందరెడ్డి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం



రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఎస్ఏ - 1 పరీక్షల్లో టాపర్లకు బహుమతులు అందజేస్తున్న కరస్పాండెంట్ గోవిందరెడ్డి



ఎస్ఏ - పరీక్షల్లో టాపర్లకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

## లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి

### ఏఐటీయూసీ ఆందోళన ..

**పెద్దకడబూరు, నవంబర్ 26 :**
కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలంటూ బుధవారం పెద్దకడబూరు గ్రామంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఏఐటీయూసి ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్, మండల కార్యదర్శి వీరేష్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయ, ఏఐటీయూసి మండల కార్యదర్శి తలారి బాబు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న మోదీ ప్రభుత్వం కార్పోరేట్లకు అనుకూలంగా కార్మికుల హక్కులను కాలరాసే లేబర్ కోడ్ లను రద్దు చేయాలన్నారు. బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన శ్రమశక్తి నీతి విధానాన్ని వెనక్కి తీసుకోవాలని, 44 కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు, ప్రపంచ కార్పోరేట్ శక్తుల లాభాల కొరకు బ్రిటీష్ కాలం నుండి భారతదేశం కార్మిక వర్గం త్యాగాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి పెట్టుబడిదారులకు అనుకూలమైన నాలుగు లేబర్ కోడ్ లను నవంబరు 21వ తేదీ నుండి అమలు చేయాలని గెజెట్ నోటిఫికేషన్ విడుదల చేయడం దుర్మార్గమైన విషయమన్నారు. ఇది భారతదేశ చరిత్రలో చీకటి రోజుగా నిలిచిపోతుందన్నారు. తక్షణమే లేబర్ కోడ్ లను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు డోలు హనుమంతు, నాగరాజు, కుంటి బుజ్జి, రామాంజనేయులు, రాము తదితరులు పాల్గొన్నారు.




ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తున్న దృశ్యం




మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్

## అన్నదాతలకు అండగా కూటమి ప్రభుత్వం

**కోసిగి, నవంబర్ 26 :**
అన్నదాతలకు అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందని మంత్రాలయం మార్కెట్ యార్డ్ చైర్మన్ చింతల గేని నర్సారెడ్డి అన్నారు. బుధవారం నాడు అన్నదాత సుఖీభవ విజయోత్సవం - ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమం కోసిగి మండలం పరిధిలోని వందగల్లు గ్రామంలో నిర్వహించారు. మంత్రాలయం టిడిపి ఇన్చార్జ్ రాఘవేంద్ర రెడ్డి ఆదేశాల మేరకు షోరూం వీరేష్, కొరివి అనుమప్ప, సొట్టయ్య, వీరేష్, విష్ణు పాలొన్నారు. ప్రతి అన్నదాత ఇంటికి స్వయంగా వెళ్లి లబ్ధి వివరాలను తెలుసుకున్నారు. అన్నదాత సుఖీభవ కరపత్రాలను అందజేసి పథకం ప్రయోజనాలను వివరించారు. రైతుల సమస్యలు, వారి సూచనలు,గ్రామ సాయి అవసరాలను నేరుగా తెలుసుకున్నారు. ఎన్నికల హామీ మేరకు సంవత్సరానికి 20వేలు రూపాయలు ఇచ్చి వాగ్దానంలో భాగంగా ఈనెల 19వ తేదీ రెండో విడతలో 7వేలు రూపాయలు జమ చేయడం జరిగినది ఇప్పటికీ రెండు విడుదలగా 14వేలు రూపాయలు రైతులు ఖాతాలో జమ చేశామన్నారు. రసాయన మందుల అధిక వాడకాన్ని తగ్గించి సేంద్రీయ సాగు వైపు అడుగులు వేయాలని రైతులను కోరారు. రైతుల ఇళ్లలో కనిపించిన సంతోషమే కూటమి ప్రభుత్వానికి అసలైన బలమని అన్నారు. రైతు సంక్షేమాన్ని ప్రథమ ప్రాధాన్యంగా ఉంచిన రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికలోటు ఉన్న, అన్నదాతల సంక్షేమానికి ఒక్క అడుగు కూడా వెనక్కి చేయట్లేదన్నారు. ఈ సంవత్సరం రైతులకు యూరియా కొరత రాకుండా చేయడం కోసిగి మండలం ఏవో ఎంతో శ్రద్ధ తీసుకోవడం జరిగినదన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అధికారుల వరప్రసాద్ వందగల్లు గ్రామ పెద్దలు చిన్నారెడ్డి, రోగయ్య, లక్ష్మన్న, వీరేష్, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



వందగల్లులో రైతన్న మీ కోసం కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

## ఘనంగా 76వ భారత రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవం

### 5వ తరగతి నుంచే పిల్లలకు అవగాహన కల్పించాలి.. సమతా సైనిక్ దళ్ రాష్ట్ర అధికార ప్రతినిధి సి.రంగయ్య..

**ఎమ్మిగనూరు, నవంబర్ 26 :**
భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకే ఆదర్శనీయమని, విద్యార్థి దశ నుంచే రాజ్యాంగంపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని సమతా సైనిక దళ్ అధ్యక్షులు సి.రంగయ్య అన్నారు. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు పట్టణంలోని స్థానిక సమతా సైనిక దళ్ కార్యాలయంలో మంగళవారం 76వ భారత రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాల రంగయ్య మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 125వ జయంతిని పురస్కరించుకుని 2015 సంవత్సరం నుండి కేంద్ర ప్రభుత్వం నవంబర్ 26వ తేదీని రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటించిందని గుర్తుచేశారు. ప్రపంచంలోని కోట్లాది మందికి మన రాజ్యాంగం ఒక అత్యుత్తమ మోడల్ (నమూనా)గా నిలిచిందన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి దేశం అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని, రాజకీయ అవసరాల కోసం రాజ్యాంగ సవరణలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.



అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న దృశ్యం

ఏ సవరణలు జరిగినా, రాజ్యాంగం యొక్క మౌలిక విలువలను, ఆత్మను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. ముఖ్యంగా భావి పౌరులైన పిల్లలకు రాజ్యాంగం పట్ల గౌరవం, అవగాహన పెంచేందుకు 5వ తరగతి నుంచే పాఠ్యపుస్తకాల్లో రాజ్యాంగ పాఠాలను చేర్చాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం సీనియర్ నాయకులు రాజోలుప్ప,నాగప్ప, రాయలసీమ నాయకులు పరమేష్, గోవిందు, వెంకటేష్, స్థానిక సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు

### ఐసిడిఎస్ కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవం.

**గుత్తి, నవంబర్ 26:**
గుత్తి పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయంలో బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగం ద్వారా అమలవుతున్న చట్టాలు మహిళల హక్కులు వరకట్నం వేధింపులకు వ్యతిరేకంగా ప్రజలు పోరాడాల్సిన అవసరం ఉందని కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు పిలుపునిచ్చారు కార్యక్రమమనికి ఐసిడిఈ సిడిపిఓ భారతి అధ్యక్షతన ఏర్పాటు చేయగా జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ బి.శ్వేత ముఖ్య అతిథులుగా పాల్గొని కార్యక్రమంలో. పాల్గొని ప్రసంగించారు. గౌరవ అతిథులుగా గుత్తి ప్యానల్ అడ్వకేట్ గంగాధర్ కుమార్ మరియు మాజీ చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కోఆర్డినేటర్ బాలాజీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్య అతిథులు లిజుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ శ్వేతా మాట్లాడారు.

## రాజ్యాంగం గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి

**ప్రిన్సిపాల్ శంకర్ ప్రసాద్ ..**

**పెద్దపప్పూరు, నవంబర్ 26:**
భారత రాజ్యాంగం గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని పెద్దపప్పూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శంకర్ ప్రసాద్ స్టూడెంట్ లకు వివరించారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుధవారం ఆయన కళాశాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ సృష్టికర్త బిఆర్ అంబేద్కర్ గురించి పాఠ్యపుస్తకాల్లో క్షుణ్ణంగా తెలియజేశారన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



సీఎం చంద్రబాబుతో భూపతి (పాతచిత్రం)

## రాష్ట్ర వన్నెకుల క్షత్రియ డైరెక్టర్ భూపతి మృతి

**రామకుప్పం, నవంబర్ 25:**
రాష్ట్ర వన్నెకుల క్షత్రియ డైరెక్టర్ భూపతి విద్యుత్ షాక్ తో ప్రమాదవశాత్తు మృతి చెందాడు. స్థానికుల కథనం మేరకు మండలంలోని దేవరాజపురం గ్రామంలో ఓ నూతన గృహప్రవేశ శుభకార్యానికి పందిర్లు వేస్తుండగా 11 కెవి విద్యుత్ తీగలు తగిలి అక్కడికక్కడే కుప్పకూలాడు. చుట్టుపక్కల స్థానికులు గమనించి హుటాహుటిన కుప్పం పిఎస్ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మధ్య మార్గంలో మృతి చెందాడని తెలిపారు. దీంతో రామకుప్పం మండల కూటమి నేతలు తీవ్ర దిబ్బంతి వ్యక్తం చేశారు. ఆయన మృతి పట్ల పార్టీకి తీరని లోటు అని అన్నారు. అతి చిన్న వయసులోనే పార్టీలో చురుగ్గా శ్రమించి పార్టీ అభ్యున్నతికి అహర్నిశల కృషి చేస్తున్నారన్నారు.



పేదలకు అన్నదానం చేస్తున్న కూటమి నేతలు

## పేదలకు అన్నదానం

**టిడిపి మండల మాజీ అధ్యక్షుడు ఆనంద రెడ్డి..**

**రామకుప్పం,నవంబర్ 25:**
టిడిపి మండల మాజీ అధ్యక్షుడు ఆనంద రెడ్డి జన్మదినం సందర్భంగా పేదలకు అన్నదానం నిర్వహించారు. బుధవారం 89 పెద్దూరు క్రాస్ వద్ద మధ్యాహ్నం 3 వందల మందికి భోజన వసతి కల్పించారు. మండల కూటమి నేతలు కలిసి ఆయనకు దుశ్యాలవలు, పూలమాలలు అందించి, పెద్ద ఎత్తున కేక్ కత్తిరించి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్ష, మాజీ అధ్యక్షులు వెంకటరమణ ఆంజనేయ రెడ్డి, రవి రెడ్డి, ఆదిల్, బాలరాజు,సుబ్రి, ఆదిల్ భాష, దయానంద తదితరులు పాల్గొన్నారు.

## డిపాజిట్ బాండు పోయిందని ఫిర్యాదు

**రామకుప్పం, నవంబర్ 25:**
మండల కేంద్రంలోని మాడ్రన్ కాలనీకి చెందిన రాణమ్మ గ్రామీణ బ్యాంక్‌లో ఇచ్చిన నగదు బాండు పోయిందని పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ సందర్భంగా గ్రామీణ బ్యాంకు రాణమ్మ తన తల్లి వెంకట లక్ష్మమ్మ పేర డబ్బులు డిపాజిట్ చేశారు. గ్రామీణ బ్యాంక్ ఎఫ్‌డి 500012169202 నెంబరు బాండు ఇచ్చారు. అయితే అది పోగొట్టుకుపోయింది. కాగితం ఎంత వెతికిన దొరకలేదు. దీంతో ఎవరికైనా దొరికితే బాండు కాగితం తమకు అందివాలని ఫిర్యాదుల పేర్కొంది.



## రాజ్యాంగ దినోత్సవ పునాదిని మరచిన అధికారులు!

**ముద్దనూరు, నవంబర్ 26:**
మండల పరిధిలోని అధికారులు రాజ్యాంగ దినోత్సవ పునాది వేసిన 1949 నవంబర్ 26ను మరిచారా అన్నట్లు కనిఎస్తోంది. స్థానిక జిల్లా పరిషత్తు బాలుర పాఠశాల ఆవరణంలో బుధవారం జరిగిన రాజ్యాంగ పునాది దినోత్సవానికి, సంబంధిత ఉపాధ్యాయులు, విద్యార్థులకు అవగాహన, కల్పించడంలో ఉపాధ్యాయులు, సఫలమయ్యారే కానీ, ఈరోజు అధికారులు, భారత రాజ్యాంగ విలువలను ఆలోచించి వ్యక్తులు, అంబేద్కర్ భావజాలాలు ఉన్నాయంటూ చెప్పుకునే, ఆ చట్టాలను ఉపయోగించుకుంటూ లబ్ధి పొందే వ్యక్తులు, ప్రజలకు, అలనాటి మన పూర్వీకులభారత రాజ్యాంగ వ్యవస్థ గురించి తెలపకపోవడం గమనార్హం చరిత్ర గురించి తెలపడంలో విఫలమయ్యారు.

# రైతుల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

**మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి ..**

**దువ్వూరు, నవంబర్ 26:**
మండల పరిధిలోని సంజీవరెడ్డి పల్లె గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న ఏవో అమర్నాథ్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ శాఖ మరియు వాటి అనుబంధ శాఖల యొక్క స్కీములను మరియు రైతన్న మీకోసం కార్యక్రమం యొక్క ముఖ్య సూత్రాలైన నీటి భద్రత దిగబడి ఆధారిత పంటలను గూర్చి మరియు వ్యవసాయ రంగంలోని టెక్నాలజీలను ఏ విధంగా రైతుకు ఉపయోగపడతాయో తెలియజేయడమైనది. అన్నదాత సుఖీభవ మరియు పిఎం కిసాన్ డబ్బులు ఎవరికైతే జమ కాలేదో ఆ రైతుల వివరాలను సేకరించినారు . ఉద్యాన పంటలను ఆసక్తిగల రైతులు పండించుటకు ఉద్యానవన శాఖ వివిధ స్కీములను గూర్చి వివరించినారు. రసాయనిక ఎరువులు మరియు పురుగు మందుల వాడకాన్ని తగ్గించి ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటించాలని అమర్నాధరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకురాలు గురులక్ష్మి రైతులు పాల్గొన్నారు.



ప్రభుత్వం రైతులకు అందిస్తున్న పథకాలను వివరిస్తున్న అమర్నాథ్ రెడ్డి

# పంచ సూత్రాలు పాటించి అధిక దిగుబడులు సాధించాలి

**ముద్దనూరు, నవంబర్ 26 :**
ప్రభుత్వం ప్రవేశపెట్టిన పంచ సూత్రాలను పాటిస్తూ రైతులు అధిక దిగుబడులు సాధించాలని ఏడిఏ రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని నల్లబల్ల గ్రామంలో బుధవారం రైతన్న మీకోసం కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో రైతులకు సమావేశం నిర్వహించారు. ఎడిఏ కె.రామ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా అమలుచేసే పంచ సూత్రాల గురించి అవగాహన పొంది తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించాలని అన్నారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి వెంకట క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ రైతులు నీటి భద్రత,డిమాండు ఆధారిత పంటలను సాగు చేసుకోవడం,అగ్రిటెక్,ఫుడ్ ప్రాసెసింగ్,వ్యవసాయ రంగం లో ప్రభుత్వ మద్దతు(సహకారం)వంటి అంశాలను రైతులకువివరించారు. అలాగే గ్రామంలో కొంత మంది రైతులకు అన్నదాత సఖీ భవ,పియం కిసాన్ పథకాల డబ్బులు పడలేదు అని ఏవో దృష్టి కి తీసుకువచ్చారు.
వెంటనే వ్యవసాయ అధికారి వారి ఆధార్ నెంబరు లో ఉన్న వివరాలను పోర్టల్ లో ఎంటర్ చేసి పరిశీలించి రైతులకు తగు సమాధానం తెలిపారు. పథకం రాకపోవడానికి గల కారణాలను తెలిపారు. రైతులు అన్నదాత సుఖీ భవ,పియం కిసాన్ పథకం డబ్బులు ఎవరికైనా రాకుంటే సంబంధించిన రైతు సేవా కేంద్రం లో ఉన్న సిబ్బందిని సంప్రదించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది రెడ్డి భాష, గంగిరెడ్డి చంద్రిక,భరత్ గ్రామ రైతులు పాల్గొన్నారు.



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఎడిఏ కె.రామ మోహన్ రెడ్డి

# పెద్ద జొన్నవరంలో పోలీసుల పల్లె నిద్ర

**పి.ఎస్.ఐ జగదీశ్వర్ రెడ్డి..**

**దువ్వూరు, నవంబర్ 26:**
జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు దువ్వూరు పి.ఎస్ పరిధిలోని జొన్నవరంలో 'పల్లె నిద్ర' కార్యక్రమంలో పి.ఎస్.ఐ జగదీశ్వర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం వారు గ్రామస్తులతో సమావేశం నిర్వహించి,వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. ఇటీవల కాలంలో చాలామంది వ్యక్తులు సైబరు మోసాలకు గురవుతున్నారని, నేరాలు జరుగుతున్న తీరును ప్రజలకు వివరించి, అప్రమత్తంగా ఉండాలని కోరారు. అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకొని కొంతమంది సైబరు నేరగాళ్ళు వాట్సాప్ కాల్స్ చేసి తమను డిజిటల్ అరెస్టు చేస్తున్నామని, ఇంటి నుండి బయటకు వెళ్ళ వద్దని, మాదక ద్రవ్యాల కేసులో ఇరుక్కున్నారని, ఆధార్ కార్డును దుర్వినియోగం చేసారని, మీ పిల్లలపై డ్రగ్స్ కేసు నమోదయ్యిందని, సిబిఐ లేదా ఎన్ఫోర్స్మెంట్ లేదా సిఐడి లేదా కోర్టు నుండి అధికారులుగా పరిచయం చేసుకొని, బెదిరింపులకు పాల్పడుతుంటారని, చివరకు సహాయం చేస్తున్నట్లుగా నమ్మబలికి, అమాయకుల నుండి డబ్బులను కొల్లగొడుతున్నారన్నారు. ఇటువంటి నేరగాళ్ళు చెప్పే మాయమాటలు నమ్మవద్దని, ఎవరైనా ఈ తరహాలో ఫోన్ కాల్ వస్తే సమాచారాన్ని డయల్ 112 లేదా 1930కు అందించాలన్నారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు, సైబర్ మోసాల గురించి వివరించారు. ఇలాంటి ఆపద సమయాల్లో తక్షణ సహాయం కోసం అందుబాటులో ఉన్న ముఖ్యమైన హెల్ప్‌లైన్ నంబర్లను గుర్తు చేశారు. డయల్ 100/112 (అత్యవసర సహాయం), చైల్డ్ లైన్ 1098 (పిల్లల రక్షణ), గృహ హింస 181, మహిళ వేధింపులు 1091, సైబర్ నేరాల టోల్ ఫ్రీ 1930 నెంబర్ల గురించి తెలిపారు. పిల్లలను బాగా చదివించుకోవాలని, ఉత్తమ మార్గంలో నడిపి, ఉన్నత స్థానాలకు చేరుకొనే విధంగా చూడాలన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



పల్లె నిద్రలో గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించిన పిఎస్ఐ జగదీశ్వర్ రెడ్డి

# విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**ఎల్ఎన్ పేట , నవంబర్ 25:**
లక్ష్మీ నర్సు పేట గ్రామంలోని మోడల్ ప్రాథమిక పాఠశాల, కెజీబీవీ ఆవరణలో బుధవారం జాతీయ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారత రాజ్యాంగం,వాటి విలువల గురించి వక్తలు మాట్లాడారు. రాజ్యాంగ పీఠిక ను ప్రతిజ్ఞ చేశారు. విద్యార్దులకు రాజ్యాంగ పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు బి. రమాదేవి, బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా కార్యదర్శి, దివ్యాంగు ఉద్యోగులు సంఘ రాష్ట్ర నాయకులు లయన్స్ క్లబ్ సర్వీస్ చైర్ పర్సన్ డా. ఎం. కె. మిశ్రో, ఉపాధ్యాయులు ఎన్. రామారావు,పి. లక్ష్మణరావు, కెజీబీవీ ఉపాధ్యాయులు,అంగన్వాడీ కార్యకర్తలు ఆరుద్ర, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం



విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

# ఘనంగా జాతీయ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**రామకుప్పం,నవంబర్ 25:**
రామకుప్పం మండలంలో వాడవాడల జాతీయ రాజ్యాంగ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ సర్కిల్ వద్ద డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి కూటమి నేతలు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అలాగే గ్రీన్ వ్యాలీ పబ్లిక్ స్కూల్ లో అంబేద్కర్ చిత్రపటానికి పూజలు చేసి నివాళులర్పించారు. భారత రాజ్యాంగం, గొప్పతనంపై విద్యార్థులకు వివరించారు. విద్యార్థులను ప్రత్యేక ప్రదర్శనలు చేపట్టి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్ష మాజీ అధ్యక్షులు వెంకటరమణ, ఆనంద రెడ్డి, ఆంజనేయ రెడ్డి, కార్యదర్శి కామరాజు నాయక్, రఘు, రామలింగారెడ్డి , అవినాష్ రెడ్డి, మంజునాథ్ ,రమేష్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ అలివేలమ్మ, పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.



గ్రీన్ వ్యాలీ స్కూల్లో విద్యార్థుల ప్రదర్శన



అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న కూటమి నేతలు



విద్యార్థులతో మాట్లాడుతున్న డి యల్ పి ఓ, నూర్జహాన్

## కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

**డి యల్ పి ఓ, నూర్జహాన్..**

**దువ్వూరు, నవంబర్ 26:**
భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డివిజనల్ డెవలప్మెంట్ అధికారి నూర్జహన్ దువ్వూరు లోని కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాలను స్కూల్‌ని సందర్శించి, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు . విద్యార్థులకు భారత రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యతను వివరించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజ్యాంగం పిల్లల భవిష్యత్తుకు మూలస్తంభం అని, అది సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం వంటి విలువలను నేర్పుతుందని వివరించారు. ఈ కార్యక్రమం విద్యార్థులలో రాజ్యాంగ విలువలను పెంపొందించడంలో, వారిలో దేశభక్తిని పెంచడంలో సహాయపడుతుందన్నారు. విద్యార్థులకు వ్యాస రచన, వక్తృత్వపు పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనపరచిన విద్యార్థులకు బహుమతులు అందించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో హరికృష్ణ కళాశాల, ప్రిన్సిపల్ మల్లేశ్వరి పంచాయతీ సెక్రెటరీ లు వెంకటేశ్వర్లు, సత్యవాణి, సంధ్య, సిబ్బంది పాల్గొన్నారు.




మాట్లాడుతున్న ఎడి రాజగోపాల్

## ప్రకృతి వ్యవసాయ సాగుపై రైతులకు అవగాహన

**ఎల్ఎన్ పేట , నవంబర్ 25:**
ప్రకృతి వ్యవసాయ సాగుపై రైతులు అవగాహన కల్పించారు. బుదవారం మండలంలోని పెద్ద కొల్లి వలస గ్రామంలో రైతన్న మీ కోసం కార్యక్రమం నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు జిల్లా మేనేజర్ పూజారి సత్య నారాయణ ఆదేశాల మేరకు ఎఫ్ఎంటి లలిత ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వ్యవసాయ శాఖ శాఖ ఎడి రాజగోపాల్ ప్రకృతి వ్యవసాయ సాగు పై రైతులు అభిప్రాయాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఓ కిరణ్ వాణీ, సీనియర్ ఐసీఆర్పీలు లు భవాని, పూర్ణ తదితరులు పాల్గొన్నారు.




సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులకు సన్మానం చేస్తున్న దృశ్యం

## జాతీయ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**ఎల్ఎన్ పేట , నవంబర్ 25:**
లక్ష్మీ నర్సు పేట మండలంలోని కొమ్ముువలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం జాతీయ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బీ.ఆర్అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రధాన ఉపాధ్యాయులు ఎ.లలిత కుమారి ఆద్వర్యంలో విద్యార్థులకు వివిధ పోటీలు, నిర్వహించారు. విద్యార్థులు మాక్ అసెంబ్లీ విధానాన్నీ ప్రదర్శన లు కనబరిచారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ఎ శ్రీనివాస రావు ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నీలమ్మ తల్లి ఆలయ ప్రతిష్ఠ మహోత్సవం

**వెలమల కుటుంబ సభ్యులు ఆలయ నిర్మాణం ..**

**ఎల్ఎన్ పేట , నవంబర్ 25:**
లక్ష్మీ నర్సు పేట మండలం యంబరాం గ్రామంలో నీలమ్మ తల్లి అమ్మవారి ఆలయ ప్రతిష్ట మహోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన వెలమల కుటుంబ సభ్యులు ఆలయ నిర్మాణం చేపట్టారు. వేద పండితులు శాస్త్రోక్తంగా సాంప్రదాయ పద్ధతిలో ప్రతిష్ట మహోత్సవ పూజలు నిర్వహించారు. పాతపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మహాఅన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని పూజలు చేసి అన్నప్రసాద స్వీకరించారు. రెండు రోజుల పాటు ఉత్సవాలు నిర్వహించారు. ఆలయం ను విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు.



నీలమ్మ తల్లి అమ్మవారు



ఎమ్మెల్యే మామిడి గోవిందరావుకు స్వాగతం పలుకుతున్న ఆలయ నిర్వాహకులు



నిరసన తెలుపుతున్న నాయకులు

# రైతువ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి

**కోసిగి, నవంబర్26 :**
రైతాంగ, కార్మిక సమస్యల పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయంతో తీసుకున్నటువంటి నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుదర్శన్, మండల కార్యదర్శి గోపాల్ లు డిమాండ్ చేశారు బుధవారం నాడు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అధ్యక్షుడు తాయన్న ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సర్కిల్లో పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేటర్లకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో జరిగిన రైతాంగ ఉద్యమానికి నేటికీ ఐదు సంవత్సరాలు పూర్తి అయినప్పటికీ ఆ ఉద్యమంలో రైతులు 736 మంది రైతులు అమరులు అయ్యారన్నారు. కేంద్రం రైతులకు మోసపూరిత వాగ్దానాలు ఇచ్చి రైతులను మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో మూడవసారి అధికారం చేపట్టిన నరేంద్ర మోడీ కార్పొరేటర్లకు అనుకూలంగా చట్టాలను అమ్ముకు చేస్తున్నారని, రైతులకు తగిన పంట నష్టపరిహారము ఇవ్వకుండా కార్పొరేట్ శక్తులకు తక్కువ ధరలకు సాగు భూములను అప్పగించడం కోసం భూ సేకరణకు శ్రీకారం చుట్టారని రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర లేకపోవడంతో రైతులు అప్పులు పాలై ఆత్మహత్యలుచేసుకుంటున్నారని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఈరేష్ మండల ఉపాధ్యక్షుడు మల్లికార్జున, కిషోర్ ఈరన్న డిహెచ్పిఎస్ జిల్లా నాయకులు ఓంకార స్వామి రైతు సంఘం నాయకులు నరసింహులు శ్రీనివాసులు చార్లెస్ ఈరన్న రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**ఎమ్మిగనూరు, నవంబర్ 26:**
ఎమ్మిగనూరు పట్టణంలో పూలే అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలే అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు, మల్లెల గ్రూప్ అధినేత డా, మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజ్ , తెలుగుదేశం పార్టీ నాయకులు, సింగనేటి ప్రతిభ భారతి అధ్యక్షురాలు బి దేవ ప్రసన్న రాజు పూలే అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ రాష్ట్ర గౌరవ సలహాదారు డా, కామళే గణేష్, రాష్ట్ర గౌరవ సలహాదారులు, మాదిగ ఉద్యోగుల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తిమ్మరాజు గారు, మాలేకర్ రామచంద్ర బీసీ సమాఖ్య ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు నియోజకవర్గం ఇన్చార్జి యం సి గిడ్డయ్య మాదిగ, మూగతి ప్రతాప్, ఎమ్మార్పీఎస్ మంత్రాలయం నియోజకవర్గం ఇంచార్జ్, పూలే అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు సింగనేటి నరసన్న, పందికోన ఈరన్న, తెలుగుదేశం పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబరు 26న రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటు. 1979లో నాటి సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రతి సంవత్సరం నవంబరు 26న నేషనల్ లా డే నిర్వహించాలని ప్రకటించారు. 1949లో భారత రాజ్యాంగ కమిటి రాజ్యాంగ ముసాయిదాను చేపట్టి కమిటీ సభ్యులు 1949 నవంబరు 26వ తేదీన తొలి ముసాయిదా ప్రతులపై సంతకాలు చేసి 1950 జనవరి 26వ తేదీ నుంచి అమల్లోకి వచ్చింది. రాజ్యాంగ మౌలిక లక్ష్యం సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అందరికీ అందించడం కాబట్టి రాజ్యాంగ ముసాయిదా ప్రతుల తొలి సంతకాల రోజైన నవంబరు 26వ తేదిని జాతీయ న్యాయదినోత్సవంగా ఎంచుకున్నారు. ఈ దినోత్సవం నాడు న్యాయవాదులు భరత దేశప్రజలు సమావేశమై న్యాయాన్ని కాపాడుతామని న్యాయ ప్రతిజ్ఞ చేశారు నేడు రాజ్యాంగ పీఠికను చదువుతూ భారత ప్రజలమైన మేము, భారతదేశాన్ని సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా నిర్మించుకోవడానికి, పౌరులందరికీ: సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని ఆలోచన, భావప్రకటన, విశ్వాసం, ఆరాధనల స్వాతంత్ర్యాన్ని అంతస్తుల్లోనూ, అవకాశాల్లోనూ, సమానత్వాన్ని చేకూర్చడానికి, వారందరిలో వ్యక్తిత్వ గౌరవాన్ని, జాతీయ సమైక్యతను సంరక్షిస్తూ సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడానికి రాజ్యాంగం దోహదపడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో పూలే అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ జిల్లా ఉపాధ్యక్షులు జే యువరాజు, విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు బిసి సోమన్న, ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, పూలే అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ కమిటీ సభ్యులు షేక్షావలి, అబ్రహం, రాజేష్, అనిల్ , ఫెనందేష్, అశోక్ చక్రవర్తి, కలుగొట్ల బాబు ,ప్రేమ్ కుమార్, వీహెచ్పీఎస్ తాలూకా అధ్యక్షులు రామాంజనేయులు, తిక్కయ్య తదితరులు పాల్గొన్నారు.


రాజ్యాంగాన్ని ప్రదర్శిస్తున్న ఎంఆర్పిఎస్ నాయకులు

# పత్తి రైతులకు అనుకూలంగా వ్యవహరించండి

**జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్..**

**ఆదోని, నవంబర్ 26:**
పత్తి రైతులకు అనుకూలంగా వ్యవహరించి పత్తి కొనుగోలు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ కోరారు. బుధవారం ఉదయం ఆదోని పత్తి మిల్లులో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు జరుగుతున్న విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పత్తి రైతుల పంటలను సిసిఐ వారు ప్రభుత్వ నిబంధనల మేరకు అర్థం చేసుకొని కొనుగోలు చేయాలని వారిని కోరారు. ఈ సంవత్సరం రైతులు అకాల వర్షాలు వల్ల దాదాపు అన్ని పంటలు తీవ్రంగా నష్టపోయారని అందులో పత్తి కూడా ఉన్నదని కావున జిన్నింగ్ మిల్లుల వారు ఈ విషయాన్ని గ్రహించి రైతుల కు అనుకూలంగా వ్యవహరించి కొనుగోలు చేయాలని తెలిపారు . ఈ సందర్భంగా సీసీఐ వారు నిరాకరించిన రంగు మారిన పత్తిని మరియు చెమ్మ చేరిన పత్తిని జాయింట్ కలెక్టర్ కు చూపించారు. సీసీఐ వారు నిరాకరించిన పత్తిని మిల్లు యజమానులు రైతులను ఇబ్బంది పెట్టకుండా తప్పక మంచి ధర ఇచ్చి కొనుగోలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ (ఇన్చార్జి) కొండయ్య , ఇన్చార్జ్ ఆదోని తాహసిల్దార్ బాబు మార్కెట్ యార్డ్ సెక్రటరీ గోవిందప్ప పాల్గొన్నారు.


సిసిఐ అధికారులతో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్


రైతులు తెచ్చిన పత్తిని పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్


గంగులపాడులో రైతన్న కోసం కార్యక్రమం నిర్వహిస్తున్న నరవ దంపతులు. చిన్నతుంబళంలో రైతన్న కోసం కార్యక్రమం నిర్వహిస్తున్న టీడీపీ మండల అధ్యక్షులు గవిగట్టు మల్లికార్జున జాలవాడిలో రైతన్న కోసం కార్యక్రమం నిర్వహిస్తున్న టీడీపీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ ముక్కన్న

# కూటమి ప్రభుత్వంతోనే రైతుల అభివృద్ధి సాధ్యం

**టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి ..**

**పెద్దకడబూరు, నవంబర్ 26 :**
కూటమి ప్రభుత్వంతోనే రైతుల అభివృద్ధి సాధ్యమని టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, టీడీపీ కర్నూలు పార్లమెంట్ తెలుగు మహిళా అధికార ప్రతినిధి నరవ శశిరేఖ, టీడీపీ మండల అధ్యక్షులు గవిగట్టు మల్లికార్జున, చిన్నతుంబళం సొసైటీ ఛైర్మన్ కందనాతి నరసప్ప స్పష్టం చేశారు. బుధవారం పెద్దకడబూరు మండల పరిధిలోని గంగులపాడు గ్రామంలో రైతన్న కోసం కార్యక్రమం ఏపీ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ బాబురావు ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి అన్నదాత సుఖీభవ పథకం కింద చేకూరిన లబ్ధిని రైతులకు వివరించారు.
చిన్నతుంబళం గ్రామంలో టీడీపీ మండల అధ్యక్షులు గవిగట్టు మల్లికార్జున, సొసైటీ ఛైర్మన్ కందనాతి నరసప్ప, టీడీపీ నాయకులు వీరేష్ గౌడ్, నరసింహులు, సాగునీటి సంఘం అధ్యక్షులు నారాయణ, జాలవాడి గ్రామంలో టీడీపీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ ముక్కన్న, టీడీపీ నాయకులు వీరేష్, రామకృష్ణ, రాముడు, భీమేష్, తాయన్న, హెచ్. మురవణి గ్రామంలో సాగునీటి సంఘం అధ్యక్షులు ఈడిగ సత్యన్న గౌడ్, టీడీపీ గ్రామ అధ్యక్షులు సొంటెన్న, టీడీపీ నాయకులు రామలింగ, చెన్నకేశవ, శివ, రంగాపురంలో టీడీపీ యువనేత వడ్డేవాటి చిన్న రైతన్న కోసం కార్యక్రమంలో భాగంగా రైతులను కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు పంపిన అన్నదాత సుఖీభవ పథకం భరోసా పత్రాన్ని అందజేశారు.
ఈ సందర్భంగా రైతుల ఇంటింటికి వెళ్లి నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ మద్దతు ధర గురించి వివరించి, రైతుల సమస్యలు తెలుసుకుని సూచనలు, సలహాలు ఇచ్చారు. గత వైసీపీ ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు.
కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకునేలా ఎన్నో కార్యక్రమాలు చేపడుతూ రైతు ప్రభుత్వంగా మారిందన్నారు. కూటమి ప్రభుత్వంలోనే రైతు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారన్నారు.
ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ జేఈ సంజీవ్ కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ ఓబులేషు, టీడీపీ నాయకులు రాఘవేంద్ర స్వామి, దస్తగిరి, రామ్మూర్తి, సోమన్న, బూత్ ఇంచార్జి బాషా, రామకృష్ణ, శ్రీనివాసులు, హనుమేష్, హంపయ్య, చిన్నతుంబళం ఏక్ హనుమంతు, చంద్ర, నాగప్ప, లస్కర్ అంజినయ్య తదితరులు పాల్గొన్నారు.


రైతు కోసం కార్యక్రమం నిర్వహిస్తున్న టీడీపీ నేత వీరేష్ గౌడ్. రంగాపురంలో రైతన్న కోసం కార్యక్రమం నిర్వహిస్తున్న టీడీపీ నేతలు. హెచ్ మురవణిలో రైతన్న కోసం కార్యక్రమం నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు

# ఆదోని జిల్లా కోసం కదం తొక్కిన విద్యార్థి లోకం

**ఆదోని నవంబర్ 26:**
ఆదోని జిల్లా కోసం విద్యార్థి లోకం కదంతొక్కింది. ఆదోని పట్టణంలోని గర్ల్స్ కళాశాల నుండి భీమ సర్కిల్లో దీక్ష శిబిరం వరకు పెద్ద ఎత్తున విద్యార్థులతో ర్యాలీగా వచ్చి ఆదోని జిల్లా కోసం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు తిరుమలేష్ మాట్లాడుతూ ఆదోని ప్రజలను కేవలం ఓట్లు యంత్రాలగా చూస్తున్నారన్నారు. ఇక్కడ ఉన్నటువంటి నాయకులు వల్ల ఆదోని జిల్లా చేయలేకపోయారు. ఇప్పటికైనా ఆదోని జిల్లా చేయకపోతే మరో 100 సంవత్సరాలు వెనక్కి పోతుందన్నారు..ఇప్పటికైనా ఆదోని జిల్లా చేసి ఇక్కడ ఉండే విద్య, వైద్యం, వలసలు, నిరుద్యోగం, ఇలాంటి చాలా సమస్యలను నిర్మూలించి అలాగే అత్యంత వెనుకబడిన ప్రాంతం ఆదోని ఇక్కడ ప్రజలు వలసలు ఎక్కువగా పోతున్నారన్నారు. ఆదోని జిల్లా అయితే వలసలు,ప్రజలు సమస్యలు అరికట్టవచ్చున్నారు. విద్యార్థులు ,ప్రజలకు కూడా ముందు రోజుల్లో మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. కేంద్రం నుంచి వచ్చే ఫండ్స్ వలన పత్తికొండ, ఆలూరు, ఎమ్మిగనూరు, మంత్రాలయం, ఇవన్నీ 35 కిలోమీటర్లు లోపల ఉంటాయి కాబట్టి పరిపాలన సౌలభ్యం బాగా జరుగుతుందని, వేల ఉద్యోగాలు వస్తాయన్నారు. ఆదోని జిల్లా చేయకపోతే ఉద్యమం ఉధృతం చేస్తాం అని హెచ్చరించారు. ఆదోని జిల్లా వచ్చేంతవరకు ఆదోనిజిల్లా జేఏసీకి చేయి కలుపుతూ పోరాడుదాం అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆదోని కష్టాలను చూసి ఆదోని జిల్లా ప్రకటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ రాజేష్ డివిజన్ సెక్రెటరీ శివ ముఖ్య నాయకులు రాజు, రంగస్వామి అలాగే జిల్లా జేఏసీనాయకులు నరేంద్ర యాదవ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..



దీక్షా శిబిరం వద్ద మద్దతు తెలుపుతున్న విద్యార్థులు


ఊరేగింపు నిర్వహిస్తున్న విద్యార్థులు . రాస్తారోకో చేస్తున్న విద్యార్థులు

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

**జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ ..**

**ఆదోని, నవంబర్ 26:**
ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా, రాజ్యాంగ ప్రధాన శిల్పి భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల అర్పించిన జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ గౌరవప్రదంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న అధికారులకు రాజ్యాంగ దినోత్సవ ప్రాధాన్యత, రాజ్యాంగం అందించే ప్రజాస్వామ్య హక్కులు, బాధ్యతలు వివరించారు. అనంతరం అందరితో కలిసి భారత రాజ్యాంగ పీఠికను చదివించి ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రాజ్యాంగం దేశ ప్రజలకు సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం, సౌభ్రాతృత్వం అనే విలువలను అందించింది. ప్రతి ప్రభుత్వ అధికారి రాజ్యాంగ పరిరక్షణ, ప్రజలకు సేవ చేయడం తమ ప్రధాన బాధ్యతగా భావించాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంల సబ్ కలెక్టర్ (ఇంచార్జి) కొండయ్య, కార్యాలయపు పరిపాలన అధికారి వసుంధర, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణు సూర్య, ఉప తహశీల్దారు.


అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి రాజ్యాంగం పరిచయం చేస్తున్న జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్

# వివాహ వేడుకల్లో పాల్గొన్న వైకాపా సమన్వయకర్త ఎర్రకోట

**ఎమ్మిగనూరు, నవంబర్ 26:**
గోనెగండ్ల మండలం చిన్నమ్మారివీడు గ్రామంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త రాజశేఖర్ తమ్ముడు దినకర్ కుమారుడు రవి, శ్వేత వివాహ వేడుకలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎర్రకోట రాజీవ్ రెడ్డి ,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిశీలకులు తెర్నకల్ సురేందర్ రెడ్డి పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదిస్తూ వారి దాంపత్య జీవితం సుఖశాంతులు, ఐశ్వర్యంతో నిండాలని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.క్రిష్టఫర్, మహీంద్రా రెడ్డి, గిడ్డయ్య, బాలరాజు, వీరేష్, బసప్ప, వాసు,కేశన్న,లచప్ప, సోషల్ మీడియా కో కన్వీనర్ సురేంద్ర బాబు పాల్గొన్నారు.


నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎర్రకోట రాజీవ్ రెడ్డి

# భాష్యంలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

**ఎమ్మిగనూరు, నవంబర్ 26:**
భాష్యం ఇంగ్లీషు మీడియం స్కూలులో విద్యాసంస్థల చైర్మన్ రామకృష్ణ, జెడ్.ఈ.ఓ మాచాని కవిత ఆదేశాల మేరకు ప్రిన్సిపాల్ నాగరాజ్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం జరుపుకోవడం జరిగింది. ఇందులో జెడ్.ఇ.ఓ మాచాని కవిత మాట్లాడుతూ భారత రాజ్యాంగ దినోత్సవం ప్రతి సంవత్సరం నవంబర్ 26న నిర్వహిస్తామని . 1949లో ఈ రోజున భారత రాజ్యాంగం ఆమోదించబడింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ ప్రధాన శిల్పి. మన రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్దది. రాజ్యాంగం ప్రజలకు హక్కులు, బాధ్యతలు, స్వేచ్ఛను అందించింది. న్యాయం, సమానత్వం, స్వాతంత్రం వంటి విలువలను స్థాపించింది. ఈరోజు రాజ్యాంగాన్ని స్మరించుకొని గౌరవించే రోజు. దేశ సేవలో మనమూ నిజాయితీగా పాల్గొనాలని ఈరోజు మనకు గుర్తు చేస్తుందిని రాజ్యాంగం పట్ల పిల్లలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, వక్తృత్వ పోటీలు, క్విజ్ కాంపిటీషన్ నిర్వహించారు. ఇందులో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు జెడ్. ఇ.ఓ మాచాని కవిత బహుమతులు ప్రధానం చేశారు. ఇందులో హెచ్.ఎమ్ అనురాధ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.


మాట్లాడుతున్న భాష్యం జెడ్.ఈ.ఓ మాచాని కవిత


విద్యార్థులకు పరీక్ష అట్టలు పంపిణీ చేస్తున్న దృశ్యం. కార్యక్రమంలో పాల్గొన్న భాష్యం విద్యార్థినీ విద్యార్థులు

# పాత ఆసుపత్రి భవనంలోకి మారిన తహసీల్దార్ కార్యాలయం

### మంత్రి పయ్యావుల కేశవ్ సహకారంతో 32 లక్షలతో కొత్త హంగులు... కళ్యాణదుర్గం ఆర్డీవో వసంత బాబు.. తహసీల్దార్ అనిల్ కుమార్,

**బెళుగుప్ప, నవంబర్ 26:**

ప్రజలకు,అధికారులకు మంచి సౌకర్యంగా ఉండేందుకు పాత ఆసుపత్రి భవనంలోనికి బుధవారం మండలం తహసీల్దార్ కార్యాలయం సాంప్రదాయపద్దంగా పూజలతో అధికారులు,టీడీపీ నాయకులు తాసిల్దార్ కార్యాలయ ప్రవేశం చేశారు. చాలా ఏళ్లుగా ప్రధాన బస్టాండ్ లో ఉన్న తహసీల్దార్ కార్యాలయం చిన్న ఇరుకు గదులలో తహసీల్దార్ కార్యాలయపు సిబ్బంది విధులు నిర్వహిస్తూ అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారు వారు. అధికారులతో పాటు ప్రజలు కూడా అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున జిల్లా ఉపాధ్యక్షులు పెద్ద తిప్పయ్య ప్రత్యేకంగా మంత్రి పయ్యావుల కేశవ్ దృష్టికి తీసుకువెళ్లి, ప్రత్యామ్నాయంగా నిరుపయోగంగా ఉన్న ప్రస్తుతం పాత ఆసుపత్రి భవనం అనేక గదులతో విశాలంగా ఉన్న విషయాన్ని తెలిపారు. మంత్రి వారి మాటలను కాదనకుండా నిరుపయోగంగా ఉన్న పాత ఆసుపత్రి భవనాన్ని, పాక్షికంగా దెబ్బతిన్న గోడలను, తహసీల్దార్ కార్యాలయం సిబ్బందికి అవసరమైన గదులను, కొత్త హంగులతో మార్పు చేసుకునేందుకు జిల్లా కలెక్టర్ తో నుండి అనుమతి ఇప్పించారు. వెంటనే జెఇ పరశు రాముడి తో పనులు చేయించేందుకు టీడీపీ నాయకులు మల్లికార్జున, తిప్పయ్య లు కార్యాలయం మార్పులో నిమగ్నమయ్యారు. సుమారు 32 లక్షల రూపాయల నిధులతో పాత ఆసుపత్రి భవనంలో దెబ్బతిన్న గోడలను, గదుల మార్పులను, వివిధ సామాగ్రి కొనుగోలు, సీసీ రోడ్డు, మెయిన్ గేట్ ఆర్చ్, కొత్త రంగులతో ముస్తాబు చేయించారు. ప్రస్తుతం పాత ఆసుపత్రి భవనం,జిల్లా స్థాయిలో ఉన్న ప్రభుత్వ కార్యాల మాదిరిగా రూపు దిద్దుకుంది. దీంతో బుధవారం తహసిల్దార్ అనిల్ కుమార్, డిప్యూటీ తహసిల్దార్లు మధుసూదన్ రావు, గురుబ్రహ్మ,టీడీపీ నాయకులు మల్లికార్జున,పెద్ద తిప్పయ్య, ఎంపీపీ పెద్దన్న, మండల కన్వీనర్ నరసాపురం ప్రసాద్,సీనియర్ నాయకులు తగ్గుపర్తి రాధాకృష్ణ, వెంకటనాయుడు, ఆధ్వర్యంలో సాంప్రదాయబద్ధంగా వేద పండితుల చేత ప్రత్యేక పూజలు నిర్వహించి తహసిల్దార్ కార్యాలయం ప్రవేశం చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన కళ్యాణదుర్గం ఆర్డీవో వసంత బాబు కార్యాలయాన్ని చూసి ఆశ్చర్యపోయారు. తహసిల్దార్ కార్యాలయాన్ని మార్పు విషయంలో ప్రత్యేక శ్రద్ధతో మంత్రి కేశవ్ దృష్టికి తీసుకుని వెళ్లి చక చక పనులు చేయించి కార్యాలయాన్ని మార్పునకు కృషిచేసిన టీడీపీ నాయకులు మల్లికార్జున తిప్పయ్యలను ఆర్డిఓ వసంతబాబు పూలమాలలు వేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో వసంతబాబుకు, తహసిల్దార్ అనిల్ కుమార్ కు టీడీపీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వసంత బాబు, తహసిల్దార్ అనిల్ కుమార్, డిప్యూటీ తహసిల్దార్లు మధుసూదన్ రావు,పరబ్రహ్మం, ఆర్ఐ నగేష్,టీడీపీ జిల్లా నాయకులు మల్లికార్జున,పెద్ద తిప్పయ్య, ఎంపీపీ పెద్దన్న,మండల కన్వీనర్ నరసాపురం ప్రసాద్, సీనియర్ నాయకులు తగ్గుపర్తి రాధాకృష్ణ, తగ్గుపర్తి వెంకట నాయుడు,స్థానిక సర్పంచ్ సాలిబాయి, ఆవులన్న సర్పంచ్ రామ్మోహన్ చౌదరి, మాజీ ఎంపీటీసీలు కంచిరాముడు, లక్ష్మీబాయి,నాయకులు వెంకటాద్రిపల్లి సునీల్, కాంట్రాక్టర్ అంజి, ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఏవో పృథ్వీ సాగర్, పిఆర్ జెఈ పరశురాముడు,డాక్టర్ ప్రియాంక, యస్ఐ శివ, వీఆర్వోలు రమేష్, ఈశ్వర్ రెడ్డి, ఎర్రి స్వామి, మధు,ఎర్రిస్వామి, సర్వేర్లు, రేషన్ షాప్ డీలర్లు,మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



కళ్యాణదుర్గం ఆర్డీవో వసంత బాబును సన్మానిస్తున్న తహసిల్దార్ అనిల్ కుమార్, డీటీలు మధుసూదన్ రావు, గురుబ్రహ్మ, టిడిపి జిల్లా నాయకులు మల్లికార్జున, పెద్ద తిప్పయ్య, అధికారులు నాయకులు.. తహసిల్దార్ అనిల్ కుమార్, డిటి లు మధుసూదన్ రావు, గురు బ్రహ్మ లకు శుభాకాంక్షలు తెలుపుతున్న టిడిపి జిల్లా నాయకులు మల్లికార్జున, పెద్ద తిప్పయ్య, మండల కన్వీనర్ నరసాపురం ప్రసాద్, సీనియర్ నాయకులు తగ్గుపర్తి రాధాకృష్ణ,



నూతన తహసీల్దార్ కార్యాలయంలో పూజలు నిర్వహిస్తున్న అర్చకులు, తహసీల్దార్ అనిల్ కుమార్ టీడీపీ నాయకులు



టీడీపీ జిల్లా నాయకులు మల్లికార్జున, పెద్ద తిప్పయ్యలను పూలమాలలతో వేసి శాలువాతో సన్మానిస్తున్న ఆర్డీవో వసంత బాబు. ఆర్డీవో వసంత బాబుకు శుభాకాంక్షలు తెలుపుతున్న టిడిపి జిల్లా నాయకులు మల్లికార్జున, పెద్ద తిప్పయ్య



అనుమానం ఉన్న వ్యక్తులకు పరిశీలిస్తున్న డిపిఎంఓ రామచంద్ర

# కుష్టువ్యాధి నిర్మూలపై ఇంటింటి సర్వే

### డీపీఎంఓ రామచంద్ర..

**యాడికి, నవంబర్ 26 :**

పెద్దవడుగూరు మండల కేంద్రంలో డిపిఎంఓ రామచంద్ర, వైద్య సిబ్బంది కుష్టువ్యాధి నిర్మూలలపై ఇంటింటి సర్వే నిర్వహించారు. అనుమానం ఉన్న వ్యక్తులకు పరీక్షించారు ఎల్సిడిఎస్ సర్వే వెరిఫికేషన్, పెద్దవడుగూరు పి హెచ్ సి, తోపాటు గ్రామంలో జరిగినది, ఈ కార్యక్రమంలో డిపిఎంఓ రామచంద్ర కుష్టు వ్యాధి నిర్మూలలపై ప్రజలకు సర్వే చేసి వివరిస్తూ రాగి రంగు మచ్చలు, స్వర్శ లేని మచ్చలు వున్న వారు, మాకు తెలిపిన చో వారిని పరి శీంచి మందులు ఇవ్వబడును అని తెలిపారు ఆశా కార్యకర్తలు చేసిన సర్వేలో అనుమానం ఉన్న వృత్తులకు పరిశీలించారు వారికి అవగాహన కలిగించారు.ఈ కార్యక్రమం లో డాక్టర్ పుష్పలత. డిపిఎమ్ఓ రామచంద్ర. ఎం పి హెచ్ ఓ శ్రీనివాసులు. సిహెచ్ఓ. పి హెచ్ ఎల్. ఏఎన్ఎమ్ లు , ఆశా కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



పెద్దవడుగూరులో కుష్టువ్యాధి నిర్మూలలపై అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**ఆత్మకూరు, నవంబర్ 26:**

మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలో రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆత్మకూరు కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించిన నాటికలు ప్రదర్శించారు. జాతీయ సమగ్రతను దేశభక్తిని పెంపొందించే నృత్యాలు చేసి రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ హైస్కూల్ లో విద్యార్థిని విద్యార్థులు మాక్ అసెంబ్లీ నిర్వహించి, అసెంబ్లీలో ఏ విధంగా సభ్యులు పాల్గొంటారు. వారి నియోజకవర్గ సమస్యలను ప్రస్తావించే విధానం ప్రభుత్వము వారు తీసుకునే అభివృద్ధి అభివృద్ధి కార్యక్రమాలు ఏ విధంగా తెలియజేస్తారు. రాజ్యాంగం యొక్క పాత్ర, ప్రభుత్వం నిర్వహణలో ఏ విధంగా ఉంటుంది మొదలగు విషయాలను కళ్ళకు కట్టేట్టు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలలో ఎంపీడీవో జీ లక్ష్మీనరసింహ, డైట్ ప్రిన్సిపాల్ రామకృష్ణ, డిప్యూటీ ఎంపీడీవో సాదిక్ వలి, ఎంఈఓ రామాంజనేయులు, కేజీబీవీ ఎస్ ఓ లీమారోస్, జడ్పిహెచ్ఎస్ ప్రధాన ఉపాధ్యాయులు లక్ష్మీదేవి, అధ్యాపక బృందం విద్యార్థుల తల్లిదండ్రులు ప్రజా ప్రతినిధులు సచివాలయాల సిబ్బంది గ్రామపంచాయతీ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.



ఆత్మకూరు హైస్కూల్లో రాజ్యాంగ దినోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం



ఆత్మకూరు హైస్కూల్లో రాజ్యాంగ దినోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం



భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు

# పెన్షనర్ల ఆధ్వర్యంలో భారత్ రాజ్యాంగ దినోత్సవం

**గుత్తి నవంబర్ 26:**

పట్టణంలోని పెన్షనర్ల భవనంలో కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు, అసోసియేట్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో 76వ భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో విజయ లక్ష్మి మాట్లాడుతూ భారత ప్రజల మైన మేము భారత దేశాన్ని సర్వ సత్తాక,సామ్య వాద,లౌకిక ప్రజా స్వామ్య ,గణతంత్ర రాజ్యంగా నిర్మించు కోవడానికి పౌరులందరికి సాంఘీక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని ఆలోచనల లోను ,భావ ప్రకటనల లోను,విశ్వాసం లోను,నమ్మకం లోను,ఆరాధనలోను,స్వేచ్ఛనూ,స్థితి గతుల్లోను ,అవకాశాల్లో ను,సమానత్వాన్ని చేకూర్చడానికి ,అందరిలో వ్యక్తి గౌరవాన్ని ,జాతీయ సమైక్యతను సంరక్షిస్తూ సౌభ్రాతుత్వా న్ని పెంపొందించ డానికి 1949 ,నవంబర్ 26న రాజ్యాంగ పరిషత్తు లో తీర్మానం చేసుకొని శాసనంగా రూపొందించుకున్న ఈ రాజ్యాంగాన్ని మాకు మేము సమర్పించు కుంటున్నాము అని కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు, అసోసియేట్ ప్రెసిడెంట్ స్వర్ణాంబ, వైస్ ప్రెసిడెంట్ షైక్షా వళి, సెక్రెటరీ రామ్ మోహన్,విజయ లక్ష్మి, వెంకట సుబ్బమ్మ, నారాయణరెడ్డి, ఫక్రుద్దీన్, అస్సన్ అహమ్మద్,నారాయణ శెట్టి, చెన్నారెడ్డి, శామ్యూల్, మద్దులేటి, భీమలింగ తదితరులు పాల్గొన్నారు.

# కత్రిమల ప్రధాన రహదారిపై పొంగిపొర్లుతున్న మురుగునీరు

### వెదజల్లుతున్న దుర్గంధం.. విజృంభిస్తున్న దోమలు..

**పామిడి, నవంబర్ 26:**

ఇక్కడన్నీ సమస్యలే, ప్రజలంతా సమస్యల వలయంలో కొట్టుమిట్టాడాల్సిందే. ప్రధాన రహదారిపై మురుగునీరు పొంగిపొర్లుతూ తీవ్రదుర్గంధం వెదజల్లుతుండటం ఫలితంగా దోమలు విజృంభిస్తున్నప్పటికీ సంబంధిత అదికారులు తమకేమి పట్టనట్లు వ్యహరిస్తున్న వైనం మండల పరిధిలోని కత్రిమల గ్రామంలో దర్శనమిస్తోంది. ఎప్పుడో ఎన్నికలప్పుడు మాత్రం పార్టీల నాయకులు హడావిడి చేస్తూ వస్తూ అభివృద్ధికి పాటుపడుతాం అంటూ హామీలను గుప్పిస్తూ గెలిచినవారు అధికారాన్ని చెలాయిస్తూ ఓడిన వారు మళ్ళీ ఎన్నికలేప్పుడు వస్తాయా.. అని తిరిగి అటువైపు కన్నెత్తి చూడకపోగా అధికారయంత్రాంగం కేవలం కార్యాలయాలకే పరిమితమవుతోందన్న ఆరోపణలు బలంగానే వినిపిస్తున్నాయి. అభివృద్ధి పనులతో ప్రజలకు సౌకర్యాలను కల్పిస్తామని అటు ప్రభుత్వం ఇటు అధికరయంత్రాంగం ప్రకటిస్తున్నప్పటికీ నేటికీ డ్రైనేజీ కాలువల నిర్మాణం జరగకపోవటం మురుగునీరంతా రోడ్లపైకి పొర్లుతుండటం కారణంగా తీవ్రదుర్గంధం వెదజల్లుతుండటం ఫలితంగా దోమలు విజృంభిస్తుండటంతో తమంతా రోగాల బారిన పడే ప్రమాదముందని గ్రామస్థులు భయాందోళన చెందున్నారు. అధికారులు సమస్యలను పరిష్కరిస్తామని చెబుతున్నారే కానీ గ్రామంలో పర్యటించిన దాఖలాలు లేవన్నారు. ప్రజాసంక్షేమం అభివృద్ధికి పాటుపడతామని ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ నేరుగా పథకాలు వారి దరికి చేరుస్తామని పాలకులు ప్రకటిస్తున్నప్పటికీ సంబంధిత అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతోందన్నది పలువురి వాదన. ప్రజారోగ్యాలను కాపాడాల్సిన గ్రామపంచాయతీ అధికారులు ఆదిశగా చర్యలు చేపట్టలేదని వారంతా కార్యాలయాలకే పరిమితమవుతున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. డ్రైనేజీ అస్థవ్యస్థమై రహదారులపై మురుగునీరు పొంగిపొర్లుతూ దోమలు విజృంభిస్తుండటం ద్వార విషపురుగుల సంచారం అధికమవ్వటం వాటి బారిన పడితే ఎప్పుడు ఎటువంటి ప్రమాదం ముంచుకొస్తుందో అంటూ ఆందోళన చెందుతున్నారు. ప్రజలకు మౌలిక సదుపాయలను కల్పించాల్సిన అదికారులు గ్రామంలో పర్యటించకపోవటంలో ఆంతర్యమేమిటో అంతుపట్టని విదంగా తయారైదన్నారు. ఇప్పటికైనా అధికారయంత్రాంగం గ్రామంలో పర్యటించి డ్రైనేజీ కాలువల నిర్మాణం, దోమల నివారణకు చర్యలు చేపట్టి మౌలిక సౌకర్యాలను కల్పించి ప్రజారోగ్యాలను కాపాడాల్సిన అవసరం ఎంతైనావుంది.



కత్రిమల ప్రధాన రహదారులపై పొంగిపొర్లుతున్న మురుగునీరు

# పాపంపల్లిలో వైభవంగా కాలభైరవ విగ్రహ ప్రతిష్ఠ

**ఆత్మకూరు, నవంబర్ 26:**

ఆత్మకూరు మండలం పాపం పల్లి గ్రామంలో బుధవారం శ్రీ కాలభైరవ విగ్రహ ప్రతిష్ఠ వైభవంగా జరిగింది. రేనాటి రోశమ్మ ఓబన్నల వారసులు నూతనంగా స్వామివారి కోసం అరుగు ఏర్పాటు చేసి దానిపై మంటపం నిర్మించి విగ్రహ ప్రతిష్ఠచేశారు. ప్రతిష్ట అనంతరం గోపూజ నిర్వహించి పూర్ణాహుతితో యాగం పరిసమాప్తి గావించారు. గ్రామం బయట కిలోమీటర్ దూరంలో రేనాటి వారి తోటలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం జరిగింది. పెద్ద ఎత్తున భక్తులు హాజరై పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. సాయంకాలం సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా భజనలు నిర్వహించారు.



పాపంపల్లి గ్రామంలో కొలువుతీరిన శ్రీ కాలభైరవ స్వామి. శ్రీ కాలభైరవ స్వామికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు



కాలభైరవ స్వామి విగ్రహ ప్రతిష్ఠానంతరం పూర్ణాహుతి నిర్వహిస్తున్న పురోహితులు. గోపూజ నిర్వహించిన దృశ్యం

# బి ఎల్ ఓ లకు అవగాహన

**కనేకల్ , నవంబర్ 26 :**

ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు తాసిల్దార్ కార్యాలయంలో బుధవారం బూత్ లెవెల్ అధికారులకు తాసిల్దార్ బ్రహ్మయ్య అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ఈసీ ఆదేశాల మేరకు ఎలక్ట్రోరల్ మ్యాపింగ్, సంతానము నవీకరణ తదితర దరఖాస్తులపై శిక్షణ కల్పించారు. ఈ కార్యక్రమాలు ఇబ్బందిగా నిర్వహించాలని బిఎల్వోలుకో ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ విశ్వనాథ్, కనేకల్ విఆర్ఓ కరణం పవన్ తదితరులు పాల్గొన్నారు



బి ఎల్ ఓ లకు అవగాహన కల్పిస్తున్న తహసిల్దార్ బ్రహ్మయ్య

# గుత్తిలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

**గుత్తి నవంబర్ 26:**

మండల కేంద్రంలోని గుత్తి, గుత్తి అరేఎస్తో పాటు వివిధ ప్రాంతాల్లో బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. పట్టణము నందు భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్ద ఎత్తున అంబేద్కర్ విగ్రహానికి అర్పించారు. ఈ సందర్భంగా గుత్తి పట్టడానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు టిడిపి నాయకులు బహుజన సమాజ్ పార్టీ నాయకులు సిపిఐ నాయకులు ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు తో పాటు వివిధ ప్రజా సంఘాల నాయకులు వేరువేరుగా కార్యక్రమాలు నిర్వహిస్తూ భారత రాజ్యాంగ పరిరక్షణకు అందరూ నడుం బిగించాల్సిన అవసరం ఉందని కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు పిలుపునిచ్చారు ఈ రాజ్యాంగం నవంబర్ 26 1949లో అమలులోకి వచ్చిన దినము 76 సంవత్సరాలు అవుతున్న భారత దేశంలో రాష్ట్రాలలో రాజ్యాంగాన్ని అమలు పరచడంలో చిత్తశుద్ధి లోపిస్తుంది ఈరోజు భారతదేశంలో అన్ని మతాలు అన్ని కులాలు ప్రశాంతంగా జీవిస్తున్నాయంటే రాజ్యాంగం ఘనత ని నాయకులు కొనియాలో. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి నాయకులు మున్సిపల్ చైర్పర్సన్ ఎంపీపీ కాంద్రపాటి విశాలాక్షి సీనియర్ నాయకులు పట్టణ కమిటీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి బిఎస్పి నాయకులు వెంకట కొండయ్య విజయ్ రామాంజనేయులు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఎంఆర్పిఎస్ నేతలు పాల్గొన్నారు. సిపిఐ మండల కార్యదర్శి జి రామదాస్ నియోజకవర్గ నాయకులు రమేష్ సహాయ కార్యదర్శిలు వెంకట్రాముడు నరసింహయ్య మధుసూదన్ ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ నాయకులు అడవి రాముడు కత్తికొండ శివ అబ్బే దొడ్డి లాలప్ప రావు ఏఐటియుసి ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ఆర్బి రామంజి రజాక్ మహమ్మద్ షఫీ డానియల్ ఆర్ఎస్ భాష బెస్తగేరి శివకుమార్ గోపాల్ తదిరులు పాల్గొన్నారు



భారత రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహిస్తున్న వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు



భారత రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహిస్తున్న వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు

# రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

రొళ్ల, నవంబర్ 26 :

రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని మండల టిడిపి నాయకులు పేర్కొన్నారు. మండలంలోని దొడ్డేరి, రంగనపల్లి,అలుపనపల్లి గ్రామాల్లో బుధవారం తెదేపా నాయకులు అధికారులతొ కలిసి రైతన్నా..మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాల్లో రైతన్నా మీకోసం కరపత్రాలను ఇంటింటికి వెళ్లి రైతులకు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వారు రైతులతో మాట్లాడుతూ రైతు శ్రేయస్సు కోసం తెలుగుదేశం ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రవేశం పెట్టడం జరిగిందని.ఈ కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి కుంచిటిగా ఒక్కలిగా రాష్ట్ర సాధికార కన్వీనర్ వి.యం పాండురంగప్ప,తెదేపా మండల కన్వీనర్ జి.కె ఈరన్న టి.ఎన్.టి.యు.సి ప్రధాన కార్యదర్శి దొడ్డేరి ఉమేష్, సింగల్ విండో డైరెక్టర్ భరత్,యూనిట్ ఇంచార్జ్ మీసేవ వెంకటేష్ నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి, డీలర్ల సంఘం గౌరవాధ్యక్షుడు పిల్లిగుండ్ల నరసప్ప,నియోజకవర్గ తెలుగు యూత్ ఉపాధ్యక్షులు పంచాయతీ అధ్యక్షులు నాగేంద్ర, క్లస్టర్ ఇంచార్జ్ మంజునాథ్, నాయకులు హనుమంతరాయప్ప, శనివారప్ప, ఈశ్వరప్ప తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలను అందిస్తున్న టిడిపి నాయకులు



పొలంలోకి వెళ్లి రైతులకు అన్నదాత సుఖీభవ పత్రాలు అందిస్తున్న నాయకులు

# యూటీఫ్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

రోళ్ల, నవంబర్ 26 :

మడకశిర మండల యూటీఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులువి.ఎన్. మాలింగప్పవై. జోగప్ప,టి. మూడ్ల గిరియప్ప ఆధ్వర్యంలో మడకశిర పట్టణమంలోని అంబేద్కర్ విగ్రహానికి రాజ్యాంగ దివాస్ సందర్భంగా పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి జిల్లా గౌరవ అధ్యక్షులు కే. భూతన్న, కార్యదర్శి డి.నరసింహప్ప మాట్లాడుతూ ప్రపంచంలో భారత రాజ్యాంగం నేటికీ చెక్కుచెదరకుండా ఉండడానికి కారణం భారత రాజ్యాంగ పితామహుడు, దూరదృష్టి కలిగిన రాజనీతిజ్ఞుడైన బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రా తత్వం వంటి నాలుగు స్తంభాలచే నిర్మితమై అందులో పొందపరచిన సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర వంటి ఉన్నత భావనలు భారతీయుల జీవనాడిగా, ఆత్మగా రూపొందిన రాజ్యాంగం మరో వందేళ్లు అయిన ఈ జగతిలో వర్ధిల్లే విధంగా చేయడం లో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అవిశ్రాంత కృషి దాగుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఫ్ నాయకులు ఈ. నరసింహమూర్తి, నంజప్ప, ఓబుల కృష్ణ, మహంతేష్, దేవరాజ్, సూర్య ప్రకాష్ పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న యూటీఫ్ నాయకులు ఉపాధ్యాయులు



ప్రతిజ్ఞ చేస్తున్న యూటీఫ్ నాయకులు

# 'రైతన్న మీకోసం కార్యక్రమం

### రాష్ట్ర కుంచిటిగ వక్కలిగ కన్వీనర్ పాండురంగప్ప..

రోళ్ల, నవంబర్ 26 :

రొళ్ల మండలం హులికుంట పంచాయితీ వన్నారనపల్లి గ్రామం లోను దొడ్డేరి పంచాయితీ రంగనహల్లి గ్రామం రత్నగిరి పంచాయితీ అలుపనపల్లిలో రైతన్న మీకోసం కార్యక్రమం లో రాష్ట్ర కుంచిటిగ వక్కలిగ సాధికర సమితి కన్వీనర్ వివిఎం పాండురంగప్ప పాల్గొని కరపత్రాలను ప్రజలకు అందజేసారు.ఈ కార్యక్రమములో వ్యవసాయ అధికారులు మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.





వన్నారనపల్లి, రంగనపల్లిలో ఇంటింటా కరపత్రాలు పంపిణీ చేస్తున్న రాష్ట్ర వక్కలిగా కన్వీనర్ వివిఎం పాండురంగప్ప

# శుభకార్యంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల

అమరాపురం, నవంబర్ 26:

మండల పరిధిలో వలస గ్రామంలో తెలుగుదేశం సీనియర్ నాయకుడు బోజే గౌడ కుమార్తె దీపిక వివాహం కర్ణాటక రాష్ట్రం హిరియూర్ తులసి నారాయణ రావు కళ్యాణ మండపంలో జరిగింది. వివాహానికి హాజరైన నవ దంపతులను టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆశీర్వదించారు. వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు గణేష్, వలస పంచాయతీ కన్వీనర్ నాగరాజు, వీరప సముద్రం మంజునాథు, చెన్నప్ప, వివాహానికి హాజరై ఆసరదించారు. దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



వధూవరులను ఆశీర్వదిస్తున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల



వధూవరులను ఆశీర్వదిస్తున్న వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు గణేష్, వలస పంచాయతీ కన్వీనర్ నాగరాజు, చెన్నప్ప, మంజునాథ్,





గాండ్లపెంట నల్లచెరువు మండల నాయకులతో మాట్లాడుతున్న అగళి మండల నాయకులు

# కదిరి నియోజకవర్గంలో పోలింగ్ బూత్‌ల పరిశీలన

### అగళి జడ్పీటీసీ ఉమేష్..

అగళి, నవంబర్ 26 :

కదిరి నియోజకవర్గంలోని కదిరి, గాండ్లపెంట, నల్లచెరువు, మండలంలోని పలు పోలింగ్ బూత్ లను అగళి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు జడ్పీటీసీ ఉమేష్, మండల పార్టీ కన్వీనర్ తిప్పేస్వామి లు అక్కడి నాయకులతో కలిసి పరిశీలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర తెలుగు దేశం పార్టీ ఆదేశాల మేరకు మడకశిర శాసన సభ్యులు ఎం ఎస్ రాజు మాజీ శాసన మండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి సూచనల మేరకు కదిరి నియోజకవర్గం గాండ్ల పెంట మండలం లోని 156,157,161,162,167, నల్లచెరువు మండలం 204,207,బూత్ లను పరిశీలించామన్నారు.ఈ కార్యక్రమం లో అగళి జడ్పీటీసీ సభ్యులు వి.ఉమేష్,అగళి మండలం తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు తిప్పేస్వామి,అగళి మండలం కో క్లస్టర్ శివన్న,యూనిట్ ఇంచార్జ్ ఎం. రఘు, గాండ్ల పెంట ఎంపీపీ మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు, గాండ్లపెంట,నల్లచెరువు మండలం క్లస్టర్ ఇంచార్జి లు, యూనిట్ ఇంచార్జి లు, బూత్ ఇంచార్జ్ లు, తెలుగు దేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



పోలింగ్ బూత్‌ను పరిశీలిస్తున్న అగళి మండలం నాయకులు





డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం. ఎంపీడీవో కార్యాలయంలో ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

అమరాపురం, నవంబర్ 26:

అమరాపురం మండల కేంద్రంలో బుధవారం ఎంపీడీవో కార్యాలయము నందు ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏవో ఆరాధ్య ఈ. ఓ. ఆర్. డి. ప్రసాద్, ఎంపీపీ ఈరన్న, వైస్ ఎంపీపీ కృష్ణమూర్తి జెడ్పిటిసి నరసింహామూర్తి వారు మాట్లాడుతూ మహావ్యక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రాసిన మహా వ్యక్తి అన్నారు. హక్కులు, చట్టాలు, బాధ్యతలు, విధులు తదితర వాటిపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ నాగరాజు, మహిళా సంఘాల వివోఏలు మరియు ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అదేవిధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ శృతి వనంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివకుమార్, నారాయణ, జయ కుమార్, జెడ్పిటిసి నరసింహామూర్తి, రిటైర్డ్ తహసీల్దార్ రంగప్ప పాల్గొన్నారు.






ఎంపీడీవో కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూజలు నిర్వహిస్తున్న ఏవో ఆరాధ్య.
ఎంపీడీవో కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న జెడ్. పి. టి. సి. స్వారక్క. నరసింహామూర్తి

# రాజ్యాంగాన్ని పరిరక్షించడం అందరి బాధ్యత

### రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కే.హరిప్రసాద్ ..

రోళ్ల, నవంబర్ 26 :

భారత రాజ్యాంగాన్ని పరిరక్షించడం అందరి బాధ్యతని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కే .హరిప్రసాద్ పేర్కొన్నారు. లేపాక్షి మండలం చోళ సముద్రం ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కే హరిప్రసాద్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం ఆమోదించిన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. 76వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తుండటం అందులో భాగంగా చోళసముద్రం ప్రాథమిక పాఠశాలలో కూడా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని గౌరవిస్తూ ఆయన ఆశీర్వాదం కోరుతూ 76వ భారత రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే హరిప్రసాద్ విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ 1949 నవంబర్ 26 నాడు భారత రాజ్యాంగాన్ని భారత పార్లమెంట్ ఆమోదించడం జరిగిందని హరిప్రసాద్ గుర్తు చేశారు.భారత రాజ్యాంగాన్ని తయారు చేయడానికి రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు సమయం పట్టిందని హరిప్రసాద్ గుర్తు చేశారు. ఇంకనూ భారతదేశ మొట్టమొదటి రాష్ట్రపతి డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా కమిటీ సభ్యులు అందరూ కృషిచేసి పటిష్టమైన భారత రాజ్యాంగాన్ని ప్రపంచవ్యాప్తంగా భారత రాజ్యాంగం దృఢమైనటువంటిదని గుర్తించేలాగా తయారు చేశారని ప్రపంచంలోని అన్ని దేశాలలో రాజ్యాంగాలను పరిశీలించి పరిశోధించి తీర్చిదిద్దడం జరిగిందని హరిప్రసాద్ పేర్కొన్నారు. అటువంటి భారత రాజ్యాంగాన్ని నేటి బాలలు యువకులు ప్రతి ఒక్కరు భావితరాలకు మార్గదర్శకంగా ఉండేలాగా మన రాజ్యాంగాన్ని అందులోని విషయాలను అవగాహన చేసుకుని హక్కులు కాపాడుకుంటూ బాధ్యతలను విస్మరించకుండా ముందుకు సాగాలని హరిప్రసాద్ పిలుపునిచ్చారు దేశభక్తి అనేది బాల్యం నుంచే రావాలని దేశవ్యాప్తంగా జరుగుతున్న దేశభక్తి విషయాలను విద్యార్థులు అవగాహన చేసుకోవాలని హరిప్రసాద్ కోరారు ఈ సందర్భంగా బాలల చేత భారత రాజ్యాంగం పరిరక్షిస్తామని హరిప్రసాద్ ప్రతిజ్ఞ చేయించారు. భారత రాజ్యాంగం కోసం కృషిచేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలు ఎన్నటికీ మర్చిపోలేమనీ అంటూ మన భారత దేశ జాతీయ పతాకాన్ని చేత పట్టి అంబేద్కర్ చిత్రపటాన్ని కుర్చీలో ఉంచి పల్లకి లాగా ఊయలలాగా ఊరేగించారు. దేశభక్తి గీతాలు హరిప్రసాద్ ఆలపించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కుళ్లాయప్ప సి ఆర్ పి నారాయణస్వామి,హరీష్, ఉపాధ్యాయులు అనిత సునీత లక్ష్మీదేవి నాగ కల్పన, బుక్కపట్నం డైట్ విద్యార్థిని సింధు పిల్లల తల్లిదండ్రులు లావణ్య తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతున్న మండల విద్యాశాఖ అధికారి -2 కుళ్లాయప్ప





విద్యార్థులు, ఉపాధ్యాయులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరిప్రసాద్ .
అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న ఉపాధ్యాయులు



అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన నాయకులు, అధికారులు

# రొళ్లలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

రొళ్ల, నవంబర్ 26 :

స్థానిక ఎమ్మార్పీఎస్ నాయకులు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ దేశ పరిపాలన ప్రగతికి రాజ్యాంగం పునాది లాంటిది అని,రాజ్యాంగం దేశ ప్రజలకు స్వేచ్ఛ,సమానత్వం సౌభ్రాతృత్వం,సమన్యాయంహక్కులతో పాటు,విధులను కల్పించినదని వాటిని ప్రతి ఒక్కరూ గుర్తించి వాటిని తెలుసుకొని ఉత్తమ పౌరులుగా నడిచి దేశ ప్రగతికి దోహదపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఎస్.ఎన్ శ్రీధర్,ఆర్డిటి ఎటిఎల్ ఓబులేసు,ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి అలునపల్లి శ్రీనివాస్,మడకశిర నియోజకవర్గం జనసేన సమన్వయకర్త రంగస్వామి కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ డాక్టర్.గౌడప్ప,మాజీ సర్పంచ్ నాగరాజు,నాయకులు అంజి,కృష్ణమూర్తి,రమేష్ నరసింహరాజు.తదితరులు పాల్గొన్నారు..

# మడకశిర రెవెన్యూ డివిజన్ మంజూరు పట్ల హర్షం

### మండల అధ్యక్షులు జి కె ఈరన్న ..

రోళ్ల, నవంబర్ 26 :

మడకశిర వాసుల చిరకాలవాంచైన రెవెన్యూ డివిజన్ ను మంజూరు పట్ల మండల టిడిపి నాయకులతోపాటు ప్రజలు, రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పట్టువదలని విక్రమార్కులుగా ప్రయత్నించి సాధించిన శాసనసభ్యులు ఎం. ఎస్.రాజు కి, మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామికి మండల ప్రజలు తెలుగుదేశం పార్టీ నాయకులు తరపున మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జి కె ఈరన్న ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.



# రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

తనకల్లు, నవంబర్ 26 :

తనకల్లు మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం ఆమోదం పొందిన రోజును ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ మబ్బు అశోక్ వర్ధన్ రెడ్డి , కదిరి నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు విజయ లక్ష్మి, కొండక మార్ల ముస్తఫా, నరేంద్ర, %ఎం% నిజాం, భయ్యా రెడ్డి, ప్రకాష్, హరినాథ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఆదినారాయణ, మాజీ టెస్ట్ బోర్డ్ మెంబర్ బీరప్ప, కొక్కంటి క్రాస్ మాజీ సర్పంచ్ పూల శంకర, బండి సుబ్రహ్మణ్యం, తాహిర్, రమేష్ నాయక్, దిగువపల్లి రమేషు, వేణు, చంద్ర, రవి, కొమ్మిద్ది గంగాధర్, కుమార్, చంద్ర, గోపాల్ విద్యాసాగర్, నాయక్, సూర్యనారాయణ, వేమయ్య, కృష్ణ, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన నాయకులు, అధికారులు

# రూ. 2 లక్షల బంగారం చోరీ

### గుర్తుతెలియని వ్యక్తులు చేతివాటం ..

బత్తలపల్లి, నవంబర్ 26:

బత్తలపల్లి నాలుగు రోడ్ల కూడలి వద్ద బస్సు కోసం వేచి చూస్తున్న సమయంలో రద్దీని ఆసరాగా చేసుకుని గుర్తుతెలియని వ్యక్తులు ఓ ప్రయాణికురాలి బ్యాగులోని సుమారు రెండు లక్షల విలువైన బంగారు నగలను చోరీ చేశారు. ఈ ఘటనపై బాధిత మహిళ బుధవారం బత్తలపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు గుంటూరు జిల్లాలోని వెలగపూడి ఏపీ సెక్రటేరియట్ వ్యవసాయం, సహకార శాఖలో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్గా పనిచేస్తున్న ప్రేమిందావతి తన మేనమామ కూతురు వివాహం ఉన్నందున తాడిమర్రి మండలం దాడి తోట గ్రామంలోని మేనమామ ఇంటికి వెళ్లేందుకు ఈనెల 24 సోమవారం ప్రయాణమయ్యారు. కర్నూలు నుంచి బస్సులో బయలుదేరి, అనంతపురం మీదుగా వచ్చి సాయంత్రం సుమారు నాలుగు 15 గంటల సమయంలో బత్తలపల్లి నాలుగు రోడ్ల కూడలి వద్ద దిగారు.

దాడి తోటకు వెళ్ళేందుకు పులివెందుల బస్సు కోసం వేచి చూస్తూ, బస్సు రాగానే రద్దీగా ప్రయాణికులతో బస్సు ఎక్కారు. అనంతరం ఆమె బస్సు కొంత దూరం వెళ్లిన తర్వాత తన బ్యాగ్ జిప్ తెరచి ఉండటానికి గమనించి, వెంటనే తనిఖీ చేయగా అందులో ఉన్న బంగారు నగలు ఉన్న బాక్స్ కనిపించడం లేదని, ఆ బాక్స్ లో బంగారు గాజులు రెండు సుమారు 1,40,000 బంగారు కమ్మలు ఒక జత సుమారు 60000, మొత్తం సుమారు రెండు లక్షల విలువైన బంగారు నగలు చోరీకి గురి అయ్యాయని తెలుసుకొని బాధితురాలు ప్రేమిందావతి తన భర్త తులసి నాథ్ రెడ్డితో కలిసి బత్తలపల్లి పోలీస్ స్టేషన్లో దొంగతనం పై ఫిర్యాదు చేశారు.

ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. ప్రయాణికులు రద్దీ ప్రాంతాల్లో తమ వస్తువులను, నగలను జాగ్రత్తగా చూసుకోవాలని పోలీసులు సూచించారు.



## రామ్‌ను లవ్ యూ అనేసిన భాగ్యశ్రీ


ఇక రెండ్రోజుల క్రితం విశాఖపట్నంలో జరిగిన ఆంధ్రా కింగ్ తాలూకా మ్యూజిక్ కాన్సర్ట్‌లో భాగ్యశ్రీ మాట్లాడుతూ.. రామ్‌పై ప్రశంసల వర్షం కురిపించింది. మీరు కింగ్ ఆఫ్ హార్ట్స్... ఐ లవ్ యూ అంటూ అందరిముందు ఓపెన్ అయ్యింది. దాంతో భాగ్యశ్రీ - రామ్‌ల మధ్య ఏదో జరుగుతుందని జనాలు ఫిక్స్ అయ్యారు. ఇంత జరుగుతున్నా రామ్ వైపు నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం కూడా అనేక అనుమానాలకు తావిచ్చింది. తాజాగా భాగ్యశ్రీ భోర్సేతో ప్రేమాయణంపై రామ్ పోతినేని స్పందించారు. ఆంధ్రా కింగ్ తాలూకా ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఛానెల్‌తో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా 16 ఏళ్లకే కెరీర్ ప్రారంభించారు, చాలామంది హీరోయిన్స్‌తో వర్క్ చేశారు. ఇప్పటి వరకు మీ గురించి ఒక్క రూమర్ లేదు.. కానీ ఈ ఫిల్మ్‌కు ఎందుకో రూమర్స్ బయటికొచ్చాయని ఓ విలేకరి ప్రశ్నించారు. దీనికి రామ్ స్పందిస్తూ.. ఈ సినిమాకు పాట రాసినప్పటి నుంచి ఇది స్టార్ట్ అయ్యింది. లేకపోతే ఎందుకు స్టార్ట్ అవుతుంది. ఇప్పటి వరకు పాట రాయలేదు, ఫస్ట్ టైం పాట రాశా. ఈ సాంగ్ రాసేసరికి హీరోయిన్ ఎంపిక కూడా జరగలేదని రామ్ తెలిపారు. దాంతో భాగ్యశ్రీ భోర్సేతో తాను డేటింగ్ చేస్తున్నట్లుగా వస్తున్న ఊహాగానాలకు రామ్ పోతినేని చెక్ పెట్టినట్లయ్యింది. కాగా కెరీర్‌లో చాలా మంది హీరోయిన్లతో వర్క్ చేసినప్పటికీ రామ్ గురించి పెద్దగా ఎలాంటి రూమర్స్ రాలేదు. అలాంటిది భాగ్యశ్రీ భోర్సేతో ఆయన డేటింగ్ చేస్తున్నాడంటూ వార్తలు రావడం టాలీవుడ్‌లో చర్చనీయాంశమైంది. దీనికి కారణాలు లేకపోలేదు. రామ్, భాగ్యశ్రీలు పోస్ట్ చేసిన ఫోటోలు, వీడియోలలో బ్యాక్‌గ్రౌండ్, వస్తువులు ఒకేలా ఉండటంతో వీరిద్దరి మధ్య ఏదో జరుగుతుందన్న రూమర్స్‌కు బలం చేకూరేలా చేశాయి. ఇక ఎన్నడూ లేని విధంగా రామ్ పోతినేని రచయితా మారి ఈ సినిమా కోసం ఓ సాంగ్ కూడా రాశాడు. ఇది భాగ్యశ్రీని ఉద్దేశించి రాసినదేనని గాసిప్స్ వైరల్ అయ్యాయి.

# ఆస్కార్ రేసులో మహావతార్ నరసింహా



సినీ ప్రపంచంలో సంచలనాన్ని రేపిన యానిమేషన్ చిత్రం 'మహావతార్ నరసింహా' విడుదలైన సమయంలో,భారత్‌లో యానిమేషన్ సినిమాలు పెద్దగా ఆదరణ పొందవని భావన ఉండేది. అయితే ఆ అంచనాలను పూర్తిగా తారుమారు చేస్తూ ఈ చిత్రం అద్భుతమైన విజయాన్ని అందుకుంది. అశ్విన్‌కుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ మూవీని హొంబలే సంస్థ సుమారు రూ.40 కోట్ల బడ్జెట్‌తో నిర్మించింది. థియేటర్లకు వచ్చిన వెంటనే పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకున్న ఈ సినిమా, దేశవ్యాప్తంగా భారీ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. దీర్ఘకాలిక ప్రదర్శనలో రూ.325 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించి అనేక రికార్డులను తిరగరాసింది. ఇప్పటికే తనదైన మార్క్ వేసుకున్న 'మహావతార్ నరసింహా' ఇప్పుడు మరో అరుదైన ఘనతను అందుకుంది ౹ అదే ఆస్కార్ రేసులో ప్రవేశించడం. ఇటీవల ప్రకటించిన ఆస్కార్ ప్రాథమిక జాబితాలో ఈ చిత్రానికి స్థానం దక్కింది. యానిమేషన్ విభాగంలో మొత్తం 35 చిత్రాలు నామినేషన్ కోసం పోటీపడుతున్నాయి. ఆ జాబితాలో 'మహావతార్ నరసింహా' కూడా ఉండటం గర్వకారణం. ఈ 35 చిత్రాల్లోంచి ఒక్కటిని అధికారిక నామినేషన్ కోసం ఎంపిక చేస్తారు. ఆ ఎంపికలో 'మహావతార్' నిలిస్తే, ఇండియా నుంచి ఆస్కార్ నామినేషన్‌కు ఎంపికైన తొలి యానిమేషన్ చిత్రం అనే చరిత్ర సృష్టిస్తుంది. అంతేకాక, నామినేషన్ దశను దాటితే, అవార్డు అందుకునే అవకాశాలు కూడా ఎక్కువగా ఉంటాయని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# ఎన్టీఆర్ సినిమా టైటిల్ డ్రాగన్ కాదా..?




టాలీవుడ్ యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ – 'కేజీఎఫ్' డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబోలో తెరకెక్కుతున్న సినిమా 'డ్రాగన్ '. ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ పాన్-ఇండియా మూవీపై సినీ వర్గాల్లో భారీ హైప్ క్రియేట్ అయింది. ఈ మూవీలో 'కాంతార' బ్యూటీ రుక్మిణి వసంత్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, ఫస్ట్ లుక్‌లు అభిమానుల్లో అంచనాలను ఆకాశానికి చేరాయి. అయితే, ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ కు 'డ్రాగన్' అనే పేరు ఫైనల్ కాలేదని నిర్మాతలు చెప్పడం హాట్ టాపిక్ గా మారింది. ఎన్టీఆర్ – ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రూపొందుతున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ ఎ%టీ=%31. ప్రస్తుతం వర్కింగ్ టైటిల్ 'డ్రాగన్' అనే పేరు పెట్టారు. ఈ సినిమా 2024 చివర్లో అధికారికంగా అనౌన్స్ అయినప్పటికీ, ప్రిత్విరాజ్ సుకుమారన్, రాజమౌళి వంటి వాళ్లు 'డ్రాగన్' అని పలు సందర్భాల్లో ప్రస్తావించడంతో ఆ పేరే ఫైనల్ అన్న అభిప్రాయం ఏర్పడింది. దీంతో యాక్షన్, మాస్ ఎలిమెంట్స్‌తో ప్రేక్షకులను థియేటర్లలో కట్టిపడేస్తుందని ఇండస్ట్రీలో గట్టి నమ్మకం ఏర్పడింది. ఈ నేపథ్యంలో ఎన్టీఆర్ మూవీ టైటిల్ ఫైనల్ కాలేదని నిర్మాతలు మైత్రి మూవీ మేకర్స్ స్పష్టం చేశారు.తాజాగా నిర్మాత మైత్రి రవి ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.." 'డ్రాగన్' కేవలం టెంటేటివ్ టైటిల్స్‌లో ఒకటి మాత్రమే. ఇంకా చాలా ఆప్షన్స్ పరిశీలిస్తున్నాం. మూవీ స్కేల్, ఎన్టీఆర్ క్యారెక్టర్ డిమాండ్‌కు తగ్గట్టు అంతర్జాతీయ స్థాయి టైటిల్ ఫిక్స్ చేస్తాం" అని తెలిపారు. ప్రస్తుతం షూటింగ్ జోరుగా సాగుతోంది. ఆఫ్రికా షెడ్యూల్ పూర్తయిన తర్వాత ఆఫ్రికాలో భారీ షెడ్యూల్స్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. 2026లో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఎన్టీఆర్ కెరీర్‌లో ఇది ఒక యూనివర్సల్ బ్లాక్‌బస్టర్ అవుతుందని టాలీవుడ్ వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి.అయితే ఇప్పుడు మూవీ నిర్మాతల కామెంట్స్ తో ఇంతకీ సినిమా టైటిల్ ఏంటి? అనే చర్చ మొదలైంది. ఇండస్ట్రీలో ఏ విషయం దాచాలని ప్రయత్నించినా.. బయటపడకుండా కాపాడటం చాలా కష్టం. ముఖ్యంగా మూవీ అప్డేట్స్, టైటిల్స్ విషయంలో మూవీ మేకర్స్ ఎంత జాగ్రత్త పడినా.. ఎప్పుడో ఒక్కసారి బయటపడుతునే ఉంటాయి. గతంలో కొరటాల శివ – మెగాస్టార్ చిరంజీవి కాంబో మూవీ ఆచార్య సినిమా టైటిల్‌ను, అధికారికంగా ప్రకటించే ముందే చిరంజీవి స్వయంగా ఒక ఈవెంట్‌లో పొరపాటున బయటపెట్టారు. వెంటనే సారీ చెప్పినా, అప్పటినుంచి "మెగా లీక్స్" అనే పదం ఇండస్ట్రీలో బాగా ప్రాచుర్యం పొందింది.

# ఆన్‌లైన్ వేధింపులపై సమంత పోరాటం

ప్రముఖ నటి సమంత, మహిళలపై ఆన్‌లైన్‌లో పెరుగుతున్న వేధింపులను ఎదుర్కోవడానికి ముందుకు వచ్చారు. ఈ లక్ష్యంతో ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో పనిచేస్తున్న 'యూఎన్ విమెన్ ఇండియా'తో కలిసి పనిచేయాలని నిర్ణయించారు. మహిళలపై డిజిటల్ ప్రపంచంలో జరుగుతున్న హింసను నివారించేందుకు నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10 వరకూ జరుగనున్న 16 రోజుల ప్రత్యేక ప్రచార కార్యక్రమంలో తాను పాల్గొంటున్నట్లు సమంత ఇప్పటికే తెలియజేశారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా ద్వారా తన 37 మిలియన్ల అనుచరులను ఉద్దేశించి మాట్లాడిన ఆమె, ఆన్‌లైన్ వేధింపులపై తన అనుభవాలను వెల్లడించారు. "సోషల్ మీడియాలో అసభ్య వ్యాఖ్యలు, బెదిరింపులు, డీప్ ఫేక్ చిత్రాలు వంటి అనేక రూపాల్లో మహిళలు దాడులకు గురవుతున్నారు. గతంలో ప్రత్యక్షంగా జరిగే ఈ వేధింపులు ఇప్పుడు డిజిటల్ ప్రపంచానికి మారాయి. ఇవి మనసును దెబ్బతీసేలా, ఆత్మవిశ్వాసాన్ని తగ్గించేలా ఉంటాయి," అని సమంత భావోద్వేగంతో తెలిపారు. తాను కూడా ఇలాంటి పరిస్థితులను పలుమార్లు ఎదుర్కొన్నానని చెప్పారు. ఈ ప్రచార కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం మహిళల్లో ఆన్‌లైన్ హింసపై అవగాహన పెంపొందించడం అని సమంత వివరించారు. డిజిటల్ వేధింపులను అరికట్టేందుకు మరింత ప్రభావవంతమైన వ్యవస్థలు, కఠినమైన చట్టాలు తప్పనిసరిగా అవసరమని ఆమె అభిప్రాయపడ్డారు. యూఎన్ విమెన్ ఇండియా చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగం కావడం తనకు గర్వకారణమని సమంత పేర్కొన్నారు.



Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.